www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 87 సోమవారం, డిసెంబర్ 22, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# ఇవాళ్టి వరకూ ఒక కథ
# రేపటి నుంచి మరో కథ

**హైదరాబాద్, డిసెంబరు 21 :** సమైక్యాంధ్రలో మహబూబ్‌నగర్ జిల్లా వివక్షకు గురైందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సమైక్యాంధ్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మహబూబ్‌నగర్ ప్రాజెక్టుకు ద్రోహం చేశాయని ధ్వజమెత్తారు. తెలంగాణ నదీ జలాలకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. తెలంగాణపై ఆర్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు మరో ఉద్యమం చేపడదామని పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కేసీఆర్. ఈ సమావేశంలో పాలమూరుకు జరిగిన ద్రోహంపైనే చర్చించామని అన్నారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టీడీపీ.. మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేశాయని ఆరోపించారు. మహబూబ్‌నగర్‌లో కృష్ణా? నది 300 కిలోమీటర్లు ప్రవహిస్తోందని వివరించారు. 174 టీఎంసీలు మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులకు రావాల్సి ఉందని తెలిపారు. విభజనతో మహబూబ్‌నగర్‌కు చాలా నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రతిపాదిత ప్రాజెక్టులను మార్చొద్దని లో స్పష్టంగా ఉందని తెలిపారు. ఈ విషయంపై బ్రిజేష్ ట్రైబ్యునల్‌కి కూడా అనేకసార్లు విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు కేసీఆర్. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీని అసెంబ్లీ వేదికగా ప్రశంసించామని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచానని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కూడా కాంగ్రెస్ సర్కార్ ఎందుకు నిలిపివేసిందని నిలదీశారు. బస్తీ దవాఖానాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రైతులను రాచి రంపాన పెడుతోందని మండిపడ్డారు. రైతులకు నీళ్లు ఇచ్చే చెక్ డ్యామ్‌లను పేల్చివేయడం దారుణమని వాపోయారు. తాము అధికారంలోకి వచ్చాక కూల్చినవాళ్లు పాతాళంలో ఉన్నా పట్టుకువస్తామని హెచ్చరించారు కేసీఆర్. తమ హయాంలో పాలమూరు, నల్లగొండ జిల్లాలను అద్భుతంగా తీర్చిదిద్దామని వ్యాఖ్యానించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పడావు పెట్టారు? అని ప్రశ్నించారు. ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని.. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై మండల, జిల్లాస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. కృష్ణా జలాల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆవేశంగా ఉన్నారని అన్నారు. ప్రతిపక్షంగా మన బాధ్యత తను నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. మరో 20 రోజుల్లో పాలమూరులో భారీ బహిరంగ సభ పెడతామని కేసీఆర్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలో బహిరంగ సభలు నిర్వహించి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన నిర?యించారు. 'తెలంగాణ తెచ్చిన పార్టీగా మౌనంగా ఉండేది లేదు' అని చెప్పడం ద్వారా కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రాజెక్టుల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రధానాంశంగా తీసుకుని ప్రజాక్షేత్రంలోకి వెళ్తామన్నారు.



## అందుకే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా

**జనగామ, డిసెంబరు 21 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (ఆదివారం) తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. కేటీఆర్‌కు అహంబావం ఎక్కువ అని విమర్శలు చేశారు. కేటీఆర్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన తన గురించి అభ్యం తరకరంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కంటే తాను వయసులో రెండేళ్లు పెద్దవాడినని ప్రస్తావించారు. కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రి చేస్తే...తాను 14ఏళ్లు మంత్రిగా పనిచేశానని గుర్తుచేశారు. ఘనపూర్ ప్రజలను అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబం అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకున్నారని ఆరోపణలు చేశారు. 'ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక సర్పంచులను గెలుచుకున్నా. నియోజకవర్గంలో 1,25,000 ఓట్లు వచ్చాయి. గతంలో కంటే ఎక్కువ బలపడ్డాం. అధికారం శాశ్వతం కాదు.. అవకాశం వచ్చినప్పుడు నిజాయితీగా పని చేస్తే ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున మన సర్పంచులు సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి. నేను మాట ఇచ్చిన మాట ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులకు ప్రతీ గ్రామానికి రూ.10 లక్షలు నిధులు ఇస్తాను. మీరు నిజాయితీగా, నీతిగా, ఎక్కడ అవినీతి లేకుండా పని చేయాలి. బీఆర్ఎస్‌కు పెద్ద గ్రామాల్లో ఉనికి లేకుండా పోయింది. నేను నియోజకవర్గంలో గెలిచినా కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. నియోజకవర్గం అభివృద్ధి కోసం నేను బీఆర్ఎస్ తరపున గెలిచినా కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాను. అనేక సంవత్సరాలు పార్టీ ఫిరాయింపులు జరుగుతున్న ఎంత మంది అనర్హతకు లోనయ్యారు. కేటీఆర్ సిగ్గు లేని మాటలు మాట్లాడుతున్నారు. నియోజకవర్గం అభివృద్ధికి రూ.1400 కోట్లు నిధులు తెచ్చాను.



## బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

**న్యూ ఢిల్లీ :** దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లాదేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మిం చతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్' 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడి నప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. "అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి."




## వామ్మో చంపేస్తున్న చలిపులి

**హైదరాబాద్** తెలుగు రాష్ట్రాల్లో చలిపులి ప్రజలను గజగజ వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు భారీ స్థాయిలో పడిపోవడంతో చలికి జనం వణికిపోతున్నారు. రాత్రి, ఉదయం టెంపరేచర్ ఊహించని రీతిలో తగ్గిపోతుంది. దీంతో చలి దెబ్బకు ఈ సమయాల్లో జనం బయటకు రావాలంటే భయపడుతున్నారు. అవసరమైతే తప్ప చలి నుంచి తప్పించుకునేందుకు ఎవరూ బయటకు రావడం లేదు. దీంతో ఉదయం వేళల్లో రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ో?గ్రతలు ఒక్కసారిగా పడిపోగా.. తెలంగాణలోనూ అదే తరహా పరిస్థితి నెలకున్నాయి. రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో చరిత్రలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఉష్ో?గ్రతలు దిగజారాయి. ప్రజలు చలికి వణికిపోతున్నారు. ఈ మేరకు అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు చలి ప్రభావానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించింది.


## పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు నిష్పాక్షికతే నైతిక పునాది

**హైదరాబాద్ :** పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు నిష్పాక్షికతే నైతిక పునాది అని, వికసిత్ భారత్-2047 లక్ష్యానికి నైతికత, వినూత్న ఆలోచనలు, ప్రజల పట్ల సానుకూల దృక్పథం కలిగిన సివిల్ సర్వెంట్లు అవసరమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. సుపరిపాలనలో ప్రభుత్వ సంస్థలు, వ్యవస్థలను నడిపించే వ్యక్తుల నైతికత అత్యంత నిర్ణయాత్మకమని తెలిపారు. దేశసేవ చేసేందుకు నైతిక విలువలు కలిగిన వ్యక్తులను ఎంపిక చేసే బాధ్యత రాజ్యాంగబద్ధ సంస్థలైన పీఎస్సీలపై ఉందని ఆయన తెలిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 2 రోజుల పాటు జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల 26వ జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పారదర్శకత, రహస్య మూల్యాంకనం : దేశ భవిష్యత్తును నిర్ణయించే వ్యక్తులతో కూడిన సమావేశమే ఈ సదస్సని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిష్పక్షపాతంగా జరగాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, రహస్య మూల్యాంకనం వంటి విధానాలతో పక్షపాత ధోరణులను నివారించవచ్చని, నియామకాల్లో ఎస్టీ, ఎస్సీ సామాజికవర్గాలకు సమన్యాయం జరగాలని, యూపీఎస్సీ నియామక విధానంపై ఇప్పటికే విదేశాల్లోని నియామక సంస్థలు ఆరా తీస్తున్నాయని తెలిపారు. అంతగా ఆ సంస్థ పరపతి సాధించిందని గుర్తు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్మాణాత్మక పద్ధతులు : సుపరిపాలన పునాదులను బలోపేతం చేసేలా వికసిత్, ఆత్మనిర్భర్ దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణంలో పీఎస్సీలు కీలక పాత్ర పోషించాలని సీపీ రాధాకృష్ణన్ కోరారు. సామాజిక సమ్మిళితం, డిజిటల్ , వాతావరణ మార్పులపై కార్యాచరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక సంస్కరణల అమలు వంటి కీలక బాధ్యతలు నూతనంగా ఎంపిక అవుతున్న అధికారులపై ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పోటీ పరీక్షల్లో అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని స్పష్టం చేశారు.




## సోనియా గాంధీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

**న్యూ ఢిల్లీ** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ పేరుతో రూపొందించిన డాక్యుమెంట్ పుస్తకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీకి వచ్చి స్వయంగా మీకు అందించారు. ఆ సమయంలో 2 సంవత్సరాల పాలనలో ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న దూరదృష్టిని అభినందించినట్లు, తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు ప్రకటించారు. కానీ, 2023 లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయంలో 17 సెప్టెంబర్, 2023 న హైదరాబాద్ నగర శివారులోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభకు విచ్చేసిన మీరు, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అభయహస్తం పేరిట కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను ఆవిష్కరించడమే కాకుండా స్వయంగా 6 గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచి, అధికారం చేపట్టి 2 సంవత్సరాల పాలన పూర్తి చేసుకుంది. ఈ 2 సంవత్సరాల కాలంలో ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు మీరు, మీ కుటుంబ సభ్యులైన రాహుల్ గాంధీ, శ్రీమతి ప్రియాంక గాంధీతో పాటు మీ పార్టీ.. మేనిఫెస్టో అమలు గురించి కానీ, మీరు స్వయంగా ప్రకటించిన 6 గ్యారంటీల అమలు గురించి కానీ ఏనాడైనా తెలుసుకోవడానికి ప్రయత్నించారా? కనీసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిమ్మల్ని కలిసిన సమయంలోనైనా వీటి అమలు గురించి అడిగి తెలుసుకున్నారా? 2 సంవత్సరాల పాలన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి మీరు అభినందించారు.



## కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దాం

**హైదరాబాద్, డిసెంబర్ 21:** కేసీఆర్, హరీష్ రావు చేసిన తప్పిదాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో నదీజలాల సమస్యలు ఉత్పన్నమైనాయని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. వృథా ప్రాజెక్టుల కోసం కేసీఆర్ అనవసరపు ఖర్చు చేశారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఆయన కుమార్తె కల్వకుంట్ల కవిత గురించి కేసీఆర్ ఏం వివరణ ఇస్తారో చూద్దామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో గతంలో చేసిన అప్పులపై కేసీఆర్ ఏం సంజాయిషీ ఇస్తారో వేచి చూద్దామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం గెలిచామని పేర్కొన్నారు. ఇక బీఆర్ఎస్ ఎక్కడుంది? అంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై నిప్పులు చెరిగారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణకి ఏమైనా ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మీ12 ఏళ్ల పాలనపై.. తెలంగాణలో రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి మోకాలు అడ్డు పెడుతున్నారంటూ మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకున్నారని విమర్శించారు. సోనియా గాంధీ ఇచ్చిన హామీల్లో మెజార్టీ అంశాలను ఇప్పటికే తాము నెరవేర్చామని ఆయన స్పష్టం చేశారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో సీపీ సజ్జనార్ సంచలన నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 21:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి స్థాయి ఛార్జిషీట్‌కు సిట్ చీఫ్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆదేశించారు. ఆదివారం బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్‌లో సిట్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. ఈ కేసు సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. ఈ నేపథ్యంలో అందరూ జవాబుదారితనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. మరో వైపు ఈ కేసులో కీలకంగా ఉన్న ప్రభాకర్ రావును గత 10 రోజులుగా కస్టోడియల్ విచారణలో ఉన్నారు. ఈ విచారణలో ఆయన నుంచి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు సిట్ అధికారులు ఇప్పటికే గుర్తించారు. తొలుత చార్జ్‌షీట్ వేసి.. అనంతరం కేసుతో సంబంధమున్న వారందరిని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ నాయకులతో పాటు ఉన్నతాధికారులను సైతం విచారించేందుకు సిట్ తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఈ కేసులో నిందితుడు ప్రభాకర్ రావును సిట్ చీఫ్ ప్రభాకర్ రావు విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసులో ఇప్పటి వరకు నిందితులను ఏసీపీ, డీసీపీ, జాయింట్ సీపీ స్థాయి అధికారులు మాత్రమే విచారించారు. కమిషనర్ స్థాయిలో అధికారి.. నిందితుడిని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



# ఈ నెల 23 న "మీ డబ్బు , మీ హక్కు" పై ప్రత్యక అవగాహనా సదస్సు

**10 సంవత్సరాల నుండి ఆయా ఖాతాలలోనే ఉండి ఇప్పటివరకు విడిపించని బ్యాంక్ పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31 వరకు స్పెషల్ డ్రైవ్ లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్.**




**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిదిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకొని ఆర్థికపరమైన ఆస్తులు (సొమ్ము) సమస్యను పరిస్కరించేందుకు చేపట్టిన కార్యక్రమము ఈ నెల 31 వరకు కొనసాగుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 సంవత్సరాలు ఆ పైన క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు, ఇన్సూరెన్స్ ఖాతాలు , తదితరాలు క్లెయిమ్ చేసుకొనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ , సెబీ, , ఐ ఆర్ డి ఎ బాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని ఇందులో బాగంగా ఈ నెల 23 వ తారీకున (మంగళవారం) జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరుకు శిబిరం నిర్వహించనట్లు ఎల్ డి ఎం తెలిపారు. ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ , భీమా సంస్తని , సంప్రదించి సలహాలు తీసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సోమవారం ఎటూర్ నాగారంలో బిఆర్ఎస్ సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



**ములుగు (ఏటూరు నాగారం) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)**నా ప్రియమైన ఏటూరు నాగారం గ్రామ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం. మన ఊరిపై మీకున్న మమకారాన్ని ఓటు రూపంలో చూపి, నన్ను సర్పంచ్‌గా గెలిపించినందుకు మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ విజయం నాది కాదు, మన గ్రామాభివృద్ధిని కోరుకునే మీ అందరిది. ఈ సంతోషాన్ని మీతో కలిసి పంచుకోవాలని, రేపు అనగా తేదీ 22.12.2025 సోమవారం రోజున ఓడగుడం ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి ఉదయం 9 గంటల నుంచి విజయోత్సవ ర్యాలీగా గ్రామపంచాయతీ దాకా కలదు అనంతరం 11 గంటలకు ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేస్తున్నాము. మీరందరూ వచ్చి ఈ వేడుకలో పాల్గొంటేనే ఈ విజయానికి పరిపూర?త లభిస్తుంది. కావున మన ఇంటి వేడుకగా భావించి అందరూ తప్పక రావాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను.

# ఈసారి మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎవరు?





**ములుగు (మేడారం) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)**మేడారం జాతరకు సరిగ్గా 36 రోజులకు గడు మాత్రమే ఉంది మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు సాగుతున్నాయి ఇప్పుడు అందరి దృష్టి ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎవరు? అనే అంశంపై కేంద్రీకృతం అయింది 2024 జాతరకు చైర్మన్గా వ వ్యవహరించిన అర్రె లచ్చు పటేల్ నే కొనసాగిస్తారని ప్రచారం జరుగుతుంది డైరెక్టర్ స్థానాలు పలువురు పేర్లు పరిశీలనలో ఉన్నాయట త్వరలోనే దేవదాయ శాఖ నుంచి ప్రకటన వెలుపడే అవకాశాలు కనిపిస్తున్నాయి

# గ్రామ మొదటి పౌరుడిగా అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు

**-22న జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి అందరూ ఆహ్వానితులే**
**-పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)** గ్రామానికి మొదటి పౌరునిగా అవకాశం కల్పించిన ప్రజలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని, నేడు 22న జరిగే గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి పార్టీలకతీతంగా, కులాలకతీతంగా, మతాలకతీతంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామ సర్పంచ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత..గ్రామ సమస్యలపై, దృష్టి సారించి..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పలాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానన్నారు. తనను నమ్మిన గ్రామంలోని ప్రజలందరి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, వాడ వాడలా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# జి రాంజీ పథకాన్ని వ్యతిరేకించండి

**పాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి.**
**భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పా షా డిమాండ్.**





**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)** ములుగు మండలంలోని కాసిం దేవి పేట గ్రామంలోని భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ కమిటీ నాయకులు వాంకుడోత్ వెంకట్రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. కొత్త ఉపాధి పథకం అయినా రాంజీ పథకాన్ని వ్యతిరేకించాలని నిరసన కార్యక్రమం స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా హాజరై మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేయడం కొరకు ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చడం కొరకు ఉపాధి ఉపాధి హామీ కూలీల కడుపు మార్చడం కోసం నూతన ఉపాధి హామీ పథకం అయినా జి రాంజీ పథకాన్ని తేవడం జరిగిందన్నారు. భారత పార్లమెంట్లో ఎలాంటి చర్చ లేకుండా కొత్త చట్టాన్ని తీసుకువచ్చి. కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఉపాధి హామీ కోసం ఖర్చు పెట్టాలని షరతు విధించడం రాష్ట్రాల హక్కులను కాలరాయడమే అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతోనే రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. ఇప్పుడు ఉపాధి కూలీల హక్కులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ చట్టాన్ని తీసుకువస్తే ఇప్పుడున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం హక్కులను కాలరాస్తున్నారు. గత చట్టంలో ఉపాధి హామీ కూలీలకు 15 రోజుల్లో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టం చెపితే ఇప్పుడున్న కొత్త చట్టం ఆ విధానం లేకుండా చట్టాన్ని మార్చడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కార్పొరేట్ యజమానులకు అనేక రాయితులు ఇస్తూ పేద ప్రజలకు పేద కూలీలకు మాత్రం అన్యాయం చేస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మిక వర్గం పోరాటాల ఫలితంగా గత యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువస్తే బిజెపి ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చి కూలీలకు అన్యాయం చేస్తుందన్నారు. కావున వ్యవసాయ కార్మిక వర్గం రైతులు అసంఘటిత కార్మిక వర్గం వ్యతిరేకించాలని. నూతన కొత్త రాంజీ పథకం రద్దయ్య వరకు మరో రైతాంగ పోరాటం తరహా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ నిరసన కార్యక్రమంలో. కమ్యూనిస్టు పార్టీ నాయకులు. ప్రజా సంఘాల నాయకులు ఈ నిరసన ఈ సమావేశంలో పాల్గొన్న వారు. కే మండేయ గుండాల నరసయ్య వాంకుడోత్ వెంకట్రాం ఎండి ఉస్మాన్ బి సమ్మయ్య రూప్సింగ్ చంద్రమౌళి మొగిలి. సంపత్ కాసింధర్ పేట గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎన్నేళ్ల తిరుపతి సుమలత జంజర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకోమటిపల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం పని చేస్తా ఎమ్మెల్యే గండ్ర

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ సప్పిడి ఇందిరా-రామస్వామి**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి డిసెంబర్ 21( పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు సురేష్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్ ల ఆధ్వర్యంలో పెద్దకొమటిపల్లి అభివృద్దే లక్ష్యంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఆహ్వానం మేరకు ఆ గ్రామ సర్పంచ్ ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్శంగా సర్పంచ్ ఇందిరా-రామస్వామి మాట్లాడారు. పెద్దకోమటిపల్లి గ్రామాభివృద్ధికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో నిరంతరం కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మారేపల్లి శ్యామల మరియు కార్యకర్తలు మద్రి బద్రి, గండు రాజు, రమణారెడ్డి, మామిడి రమేష్, ఉడుత రాజకుమార్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా సర్పంచ్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దుండ్ర సదయ్య, నిమ్మతి రాజేందర్, గౌడ కుమార్, గట్టు రాంబాబు, గడ్డం శ్రీను, దర్శనాల స్వామి, పైడాకుల సాగర్, మూడెత్తుల ఐలయ్య, సప్పిడి సదయ్య తదితరులున్నారు.

# మహా మేడారం జాతర మంత్రి సీతక్క కీలక ప్రకటన








**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)**వచ్చే సంవత్సరం జనవరి 28 నుంచి 30 వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ముఖ్యమంత్రి హాజరుకావాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కోరారు ఆదివారం హైదరాబాదులో ముఖ్యమంత్రి నివాసంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ లతో కలిసి ముఖ్యమంత్రి మహా మేడారం జాతర పోస్టల్ ను ఆవిష్కరించారు ఈ సందర్శంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని గద్దెల ప్రాంగణంలో చేపట్టిన పునర్నిర్మాణం పనులు వేగవంతమయ్యాయని వివరించారు మహా జాతర సందర్శగా అమ్మవార్లను దర్శించుకోవడానికి మేడారం రావాలని మంత్రి సీతక్క కోరారు

# మొగుళ్ళపల్లి కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక






**మొగుళ్ళ పల్లి ప్రతినిధి డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)** మొగుళ్ళపల్లి కుమ్మర సంఘం గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గుండారపు రమేష్, ఉపాధ్యక్షుడిగా గుండారపు సురేష్, ప్రధాన కార్యదర్శిగా మందారపు ఓదెలు, కోశాధికారిగా గుండారపు రవికుమార్, సహాయ కార్యదర్శిగా గుండారపు తిరుపతి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండారపు రఘుపతి, గౌరవ అధ్యక్షుడు గుండారపు తిరుపతి, ప్రజాపతి సంఘం అధ్యక్షుడు గుండారపు యాదయ్య, కోశాధికారి గుండారపు మహేందర్, నాయకులు కానుగుల రాజయ్య, సముద్రాల సమ్మయ్య, గుండారపు సంపత్, గుండారపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లతా పేష్కర్ కు ఇన్స్పిరేషనల్ ఉమెన్ ఆథర్స్ అవార్డ్..








**హైదరాబాద్, డిసెంబర్ 21, (పీపుల్స్ న్యూస్ ) :** లతా పేష్కర్ రచనలు చిన్నారులను స్ఫూర్తిదాయక కథలతో ప్రేరేపిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.బేగంపేట దేవనార్ అంధుల పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో ప్రముఖ రచయిత్రి లతా పేష్కర్ ను విలాస ద సైన్స్ ఆఫ్ మార్కిన్, అశ్లీ పబ్లికేషన్ ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫౌండర్ పసుపులేటి శ్రీవల్లి,మిస్ ఇండియా 2018 కృతిక శర్మలు మాట్లాడుతూ లతా పేష్కర్ ఆంగ్ల భాషలో ఇంత వరకు ఆరు పుస్తకాలు రచించారని అవి పిల్లలను స్ఫూర్తిదాయకంగా ప్రేరేపిస్తాయన్నారు. జీవితంలో ఎన్ని అవరోధాలు వచ్చినా ధైర్యంతో ముందుకు సాగితే విజయం తప్పని సరిగా వరిస్తుందని,అలా లతా పేష్కర్ తన రచనలతో మహిళలలో స్ఫూర్తి నింపిందన్నారు.ఆమె రచించిన ఏడవ పుస్తకం గ్రోయింగ్ అప్ గ్రోయింగ్ వాయిస్ ప్రచురించబడుతుందన్నారు. ఇప్పటికే ఆంగ్ల భాషలో రాసిన ఆరు పుస్తకాలు ఎంతో ఆదరణ పొందాయన్నారు.ఆమెను ఇన్స్పిరేషనల్ మహిళా రచయిత్రి అవార్డ్ తో సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రచయిత్రి లతా పేష్కర్ మాట్లాడుతూ తనకు అవార్డ్ అందించినందుకు కృతజ్ఞతలు తెలియ చేశారు.త్వరలో ప్రచురితమవుతున్న గ్రోయింగ్ అప్ గ్రోయింగ్ వాయిస్ పుస్తకం కూడా అందరి మన్ననలు పొందుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు

# బండల మల్లన్న జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ







**పటాన్ చెరు, డిసెంబర్ 21, (పీపుల్స్ న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో గల బండల మల్లన్న జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం ఆలయ ప్రాంగణంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. జనవరి 3, 4 తేదీలలో జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో 409 మందిపై కేసులు నమోదు

**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 21, (పీపుల్స్ న్యూస్ )** :సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 409 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 290 ద్విచక్ర వాహనదారులు, 23 ఆటోలు, 95 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 352 మంది 35 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 37 మంది 201 ఎంజీ /100 ఎంఎల్ నుంచి 300 ఎంజీ /100 ఎంఎల్ మధ్య, 20 మంది 301 ఎంజీ /100 ఎంఎల్ నుంచి 550 ఎంజీ /100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత %-%2023లోని సెక్షన్ 105



(కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. గత వారం లో మొత్తం 756 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 02 మందికి జరిమానా, జైలు శిక్ష,



సోషల్ సర్వీస్, 754 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించాలి

### పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 21, (పీపుల్స్ న్యూస్ ) :** విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో కరీంనగర్ కేంద్రంగా జరుగనున్న రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటున్న సంగారెడ్డి జిల్లా జట్టుకు లక్ష 50 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పటాన్ చెరువు పట్టణంలోని తన నివాసంలో జిల్లా జట్టుకు డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం యువతకు స్ఫూర్తినిచ్చేలా మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు క్రీడా పోటీలలో పాల్గొంటూ అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో సంగారెడ్డి జిల్లా జట్టు ఘన విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో










అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఫహీం ఇక్బాల్, కార్యదర్శి సామెల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక



### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 21, (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ ప్రాంతంలో నిర్వహించే జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామపంచాయతీ పరిధిలో



ఆదివారం నిర్వహించిన మల్లన్న స్వామి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సందీప్, రామకృష్ణ, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.





# గోవుల సంరక్షణ కోసం బీరంగూడ గోశాల చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం



### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 21, (పీపుల్స్ న్యూస్ ) :** గోవుల సంరక్షణ కోసం బీరంగూడ గోశాల చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన గోశాల 15వ



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవులకు ప్రసాదాలు తినిపించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, గోశాల నిర్వాహకులు దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# జగన్ పుట్టినరోజు వేడుకలపై తీవ్రంగా స్పందించిన యనమల



**విజయవాడ, డిసెంబర్ 21:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదినం (డిసెంబర్ 21, 2025) సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ అనుచరులు తమ నాయకుడి పుట్టినరోజును పెద్ద ఎత్తున జరుపుకోవడంలో తప్పు లేదని అంటూనే, రామాయణంలో రాక్షసులు-విభీషణుడు ఉదాహరణతో జగన్ పాలనను రాక్షస రాజ్యంతో పోల్చారు. 'జగన్ అనుచరులు అతని పుట్టినరోజును పెద్ద ఎత్తున జరుపుకుంటే అందులో ఏమాత్రం తప్పు లేదు. రాక్షస శిష్యులు తమ రాక్షస రాజు పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉన్నప్పటికీ దానిని పొగుడుతారు. కానీ విభీషణుడి వంటి కొందరు అటువంటి పనికిమాలిన పొగడ్తలను అంగీకరించరు' అని యనమల వ్యాఖ్యానించారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన 'మరచిపోలేని తప్పులను' గుర్తుచేసుకుంటూ, రాష్ట్రాన్ని సంక్షోభ ంలోకి నెట్టిన 'చెత్త పాలన' అని ఆరోపించారు. యనమల మరింత తీవ్రంగా, జగన్‌ను 'విధ్వంసకుడు, ప్రజాస్వామ్య నియంత, అవినీతిపరుడు' అని పేర్కొంటూ దాఖలు చేసిన 11 ఛార్జ్‌షీట్లు, దాఖలు చేసిన 9 కంప్లైంట్లు, జప్తు చేసిన ఆస్తులను ఉదాహరించారు. ఆర్థిక నేరస్థులు హంతకుల కంటే ప్రమాదకరులని సుప్రీంకోర్టు గతంలో ఆర్థిక నేరాల సందర్భాల్లో పేర్కొన్న వ్యాఖ్యలను ఇక్కడ ప్రస్తావిస్తూ యనమల, జగన్ పాలనను 'మోసగాళ్ల పాలనగా' అభివర్ణించారు. 'అటువంటి స్వార్థపరుడైన నాయకుడు వంకర బుద్ధి గలవాడిగానే మిగిలిపోతాడు' అని హెచ్చరించారు.

# అధికారంలోకి వస్తే అంతు చూస్తాం రెచ్చిపోయిన కాకాణి



**నెల్లూరు, డిసెంబరు 21 :** వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మరోసారి రెచ్చిపోయారు. ఈసారి ఆయన ఇరిగేషన్ అధికారులపై బహిరంగంగా తీవ్ర స్థాయిలో బెదిరింపులకు దిగినట్లు సమాచారం. ఇరిగేషన్ విభాగంలోని ఇన్‌చార్జి ఎస్‌ఈ దేశీనాయక్, మేనేజర్ గంగాధర్ రెడ్డిలు టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అండతో అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈక్రమంలో ఇరిగేషన్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పదవీ విరమణ పొందినా, లెక్కలన్నీ సరి చేయిస్తానని... ఆస్తులు మొత్తం అమ్మించి కక్కిస్తామని వార్నింగ్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ హయాంలో జరిగిన అవినీతిని ఇటీవల ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బయటపెట్టిన విషయం తెలిసిందే. మీడియాని వెంట పెట్టుకుని వెళ్లి.. కాకాణి పనులు చేయకుండానే రూ.కోట్లలో బిల్లులు చేసుకున్న ప్రాంతాలను సోమిరెడ్డి చూపారు. ఇరిగేషన్‌లో ఆధారాలు బయటపెట్టి రూ.150కోట్లకు పైగా అవినీతి చేశారని సోమిరెడ్డి ఆరోపణలు చేశారు. విజిలెన్స్ విచారణలోనూ నాటి అక్రమాలు బట్టబయలు అయ్యాయి. అయితే, సోమిరెడ్డి ఆరోపణలపై ఇప్పటికీ కాకాణి సమాధానం ఇవ్వకుండా ఇరిగేషన్ అధికారులపై ఎదురుదాడికి దిగడం గమనార్హం.

# భారత్ సైనిక, సాంకేతిక రంగాల్లో దూసుకెళ్తుంది హరిబాబు కీలక వ్యాఖ్యలు



**ప్రకాశం, డిసెంబరు 21 :** అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ఎంతో గౌరవం పెరిగిందని ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన దేశాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఆత్మ విశ్వాసంతో పని చేసే దేశంగా మనదేశం ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఒంగోలులో ఏబీవీపీ రాష్ట్ర 44వ మహాసభలు జరుగుతున్నాయి. ఈ సభకు ఇవాళ(ఆదివారం) ముఖ్య అతిథిగా హాజరయ్యారు కంభంపాటి హరిబాబు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏబీవీపీ 44వ మహాసభలకు హాజరవ్వటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఏబీవీపీలో మంచి సేవ కార్యక్రమాలు చేసిన వారికి అవార్డులు దక్కుతాయని వెల్లడించారు. విద్యార్థులు సేవా రంగంలో అధికంగా పాల్గొని సేవలు అందించాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏబీవీపీని విస్తరించడానికి చాలా కష్టపడి పని చేశామని వివరించారు. తాము అనేక ప్రాంతాలు పర్యటించామని. విద్యార్థులతో చర్చించి సంభాషించామని తెలిపారు. విద్యార్థులకు ఉన్న సమస్యలతో పాటు హాస్టల్స్ ఉన్న సమస్యలు, స్కాలర్‌షిప్స్ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ సహకరిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమస్యలతో పాటు దేశంలో ఉన్న సమస్యలను కూడా తెలుసుకోవాలని కోరారు గవర్నర్ కంభంపాటి హరిబాబు. మన సైనికులు చేపట్టిన ఆపరే షన్ సిందూర్ విజయవంతం అయిందని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడులను తిప్పి కొట్టామని చెప్పుకొచ్చారు. పాకిస్థాన్‌లో ఉన్న త్రివిధ దళాలను శిబిరాలను ధ్వంసం చేశామని తెలిపారు. భారతదేశానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు ఉందని వెల్లడించారు. మన దేశంలో రక్షణ పరికరా లను కూడా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని వివరించారు. దేశంలో విద్యుత్ వాడకం తగ్గి.. సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా ప్రధాని మోదీ అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పుకొచ్చారు. ఎలక్ట్రికల్ కార్లు కూడా దేశంలో పెరుగుతున్నాయని గవర్నర్ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు.

# వంటబట్టని నూనెలు పెరుగుతున్న వంటనూనెల ధరలు



**విజయవాడ:** గత సెప్టెంబరులో నిలకడగా ఉన్న వంటనూనెల ధరలు సంక్రాంతి సమీపిస్తున్న సమయంలో క్రమేణా పెరుగుతున్నాయి. దిగుమతి పేరుతో సన్‌ఫ్లవర్ ఆయిల్స్ ధరలు పెంచేస్తున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండే సందర్భంలో సరఫరా తక్కువగా ఉందన్న వాదనలను తెరపైకి తెస్తూ ఏజెన్సీలు ఇలా కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. దీనిని కప్పిపుచ్చుకోడానికి తెలివిగా రూపాయితో డాలర్ విలువ పెరిగిందన్న వాదనను తెస్తున్నాయి. సన్‌ఫ్లవర్ ఆయిల్స్ దిగుమతిపైనే ఆధారపడి ఉంటాయి. మలేషియా, రష్యా, ఉజ్బెకిస్తాన్ నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి అవుతుంది. ఈ క్రమంలో డాలర్లలో మనమేమీ డబ్బు చెల్లించట్లేదు. రూపాయిల్లోనే చెల్లిస్తున్న నేపథ్యంలో ధరల పెరుగుదలకు అవకాశమే లేదు. కానీ, ఏజెన్సీలు ఈ వాదనలు తెలివిగా తెస్తున్నాయి. డీలర్లు మాత్రం ఈ మాటలు చెప్పట్లేదు. పండుగల నేపథ్యంలో హోల్సేల్, రిటైల్ మార్కెట్కు సరఫరా చేసే ఏజెన్సీలు ఉద్దేశపూర్వకంగా ఇలా ప్రచారం చేస్తున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. పెరుగుదల ఇలా:మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలంతా సన్‌ఫ్లవర్ ఆయిల్స్ లో ఎక్కువగా ఫ్రీడమ్, ఫార్చ్యూన్, గోల్డ్ డ్రాప్ నూనె ప్యాకెట్లను వినియోగిస్తారు. ఈ నూనె ప్యాకెట్లపై సెప్టెంబరులో ఎమ్మార్పీ రూ.185 ఉండగా, ప్రస్తుతం కూడా అదే కొనసాగుతోంది. ఈ ఎమ్మార్పీపైనే సెప్టెంబరులో ఫ్రీడమ్ ఆయిల్ రూ.140, గోల్డ్ డ్రాప్ రూ.135కు విక్రయించారు. ప్రస్తుతం కూడా ఎమ్మార్పీ రూ.185లే ఉండగా, హోల్సేల్ వ్యాపారుల వద్ద మాత్రం ఫ్రీడమ్ ఆయిలు రూ.153కు విక్రయిస్తున్నారు. సూపర్ మార్కెట్లలో కూడా ఇంచుమించు అదే ధరను ప్రదర్శిస్తున్నారు. సెమీ హోల్ సేల్ వ్యాపారులు రూ.155కు విక్రయిస్తున్నారు. రిటైల్లో ఇదే ఫ్రీడమ్, ఫార్చ్యూన్ ఆయిల్స్ రూ.160పైనే ఉన్నాయి. మండల, గ్రామీణ స్థాయిలో ఇంకా పెంచే విక్రయిస్తున్నారు. మొత్తంగా సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ ప్యాకెట్లపై రూ.10 నుంచి రూ.15 వరకు పెరుగుదల కనిపిస్తోంది. ఏజెన్సీలు ఉద్దేశపూర్వకంగా ధరలు పెంచుతున్నారని తెలుస్తోంది. ఈ ధరల పెరుగుదలకు చెప్పే కారణాలు.. తక్కువ పరిమాణంలో నిల్వల దిగుమతి, డాలర్ ప్రభావం. పామాయిల్ ప్యాకెట్లు చిన్నబోతున్నాయి. పేదలు ఎక్కువగా వినియోగించే పామాయిల్ ప్యాకెట్లు చిన్నబోతున్నాయి. లీటరు వంటనూనె ప్యాకెట్‌పై స్టాండర్డ్స్ ప్రకారం నికర పరిమాణం 910 గ్రాములుగా ఉండాలి. దీనిని ప్యాకెట్‌పై స్పష్టంగా కనిపించేలా ముద్రించాలి. కానీ, ప్రస్తుతం 750, 790, 850 గ్రాముల నికర పరిమాణంతో కూడిన ప్యాకెట్లు వస్తున్నాయి. వినియోగదారులు తెలుసుకోలేని విధంగా కంటికి కనిపించని విధంగా డిజిటల్ ప్రింటింగ్ వేస్తున్నారు. రూ.100కు అందుబాటులో ఉండే పామోలిన్ ప్యాకెట్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు వీలుగా డీలర్లు ఇలా చేస్తున్నారని చెబుతున్నారు. రిటైల్‌గా విక్రయించే సందర్భంలో లీటరు ధరలను వసూలు చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. పామాయిల్ ప్యాకెట్ల ఎమ్మార్పీ రూ.125 ఉండగా, రూ.113-రూ.118 మధ్య విక్రయిస్తున్నారు. 790 ఎంఎల్ ప్యాకెట్ అయితే ఎమ్మార్పీ రూ.115 ఉండగా, రూ.108కు విక్రయిస్తున్నారు. 750 ఎంఎల్ ప్యాకెట్‌పై రూ.108 ఎమ్మార్పీ ఉండగా, రూ.103కు విక్రయిస్తున్నారు. కొనుగోలుదారులను ఏమార్చుతున్నారు.

# అన్నయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన షర్మిల




**అమరావతి :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (డిసెంబర్ 21) పుట్టినరోజు జరుపుకుంటున్నారు. వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా వైసీపీ నేతలు, అభిమానులు, కార్యకర్తల శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా వైఎస్ జగన్‌కు పుట్టినరోజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వైసీపీ శ్రేణులతో పాటుగా ఇతర పార్టీల నేతలు, రాజకీయ నాయకులు వైఎస్ జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల , తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి పొంగులేటి వంటి నేతలు వైఎస్ జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలోనే తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినవారికి వైఎస్ జగన్ రిప్లై ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఏపీసీసీ చీఫ్, సోదరి వైఎస్ షర్మిలకు వైఎస్ జగన్ ఇచ్చిన రిప్లై ప్రస్తుతం వైరల్ అవుతోంది. "%జూ% అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా." అంటూ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. షర్మిల ట్వీట్‌కు అమ్మా అంటూ వైఎస్ జగన్ రిప్లై ఇవ్వటం నెట్టింట వైరల్ అవుతోంది. థ్యాంక్యూ ఫర్ ద విషెస్ అమ్మా అంటూ వైఎస్ జగన్ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజనం పలు కామెంట్లు పెడుతున్నారు. రక్త సంబంధం అన్నింటి కంటే గొప్పందంటూ కామెంట్ చేస్తున్నారు. మరోవైపు గత కొంతకాలంగా వైఎస్ జగన్, వైఎస్ షర్మిల మధ్య సత్సంబంధాలు లేని సంగతి తెలిసిందే. రాజకీయంగానే కాకుండా, వ్యక్తిగతంగానూ ఇద్దరి మధ్య విభేదాలు బయటకు వచ్చాయి. ఆస్తి విషయంలో కోర్టులో కేసు నడుస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఏపీసీసీ చీఫ్ అయిన తర్వాత వైసీపీ మీద, వైఎస్ జగన్ మీద షర్మిల విమర్శలు, ఆరోపణలు ఎక్కుపెట్టడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే వైసీపీ నుంచి కూడా వైఎస్ షర్మిలకు రివర్స్ కౌంటర్లు మొదలయ్యాయి.

## వైఎస్ జగన్ బర్త్‌డే సందర్భంగా స్పెషల్ కటౌట్ చర్చకు దారి తీసిన కేసీఆర్,కేటీఆర్ ఫొటోలు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కటౌట్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వైఎస్ జగన్ బర్త్‌డే కటౌట్‌లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఫొటోలు ఉండటంతో సర్వత్రా చర్చ జరుగుతోంది. శేరిలింగంపల్లికి చెందిన డాక్టర్ రవీందర్ యాదవ్ తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసం సమీపంలో ఈ కటౌన్‌ను ఏర్పాటు చేశాడు. 'హ్యాపీ బర్త్‌డే జగనన్న' అని కటౌట్‌పై ఉంది. రెండు పార్టీల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి కాబట్టే.. వైఎస్ జగన్ పుట్టిన రోజు కటౌట్‌లో కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు వేశారంటూ జనం గుసగుసలాడుకుంటున్నారు. బెంగళూరుకు వెళ్తున్న మాజీ సీఎం జగన్‌కు విమానంలో బాలిక పుష్పగుచ్ఛం అందించేలా వేసిన 'బర్త్‌డే' సెట్టింగ్ బెడిచికొట్టింది. జగన్ ఎక్కడకు వెళ్లినా, ఆఖరికి విమానం ఎక్కినా అభిమానులు చుట్టుముడుతున్నారని జనం బుర్రల్లోకి సోషల్‌మీడియా చేసిన వీడియో, చివరకు జనం పరిహాసానికి గురయింది. ఇలాంటి సినిమాటిక్ వీడియోలతో తమ కళ్లు కప్పలేరంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.


# జగన్ బర్త్‌డే వేడుక వైసీపీలో బయటపడ్డ కుమ్ములాటలు



**కర్నూలు, డిసెంబరు 21 :** వైసీపీ లో మరోసారి నేతల మధ్య తీవ్ర విభేదాలు, కుమ్ములాటలు బయటపడ్డాయి. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి53వ పుట్టినరోజు వేడుకలను వైసీపీ నేతలు నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరిగిన బర్త్‌డే వేడుకలు చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరిగిన వివాదం వైసీపీ శ్రేణుల మధ్య హాట్ టాపిక్‌గా మారింది. జగన్ పుట్టినరోజు వేడుకను వేర్వేరుగా నిర్వహించడమే దీనికి కారణంగా తెలుస్తోంది వైసీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్ రెడ్డి, కర్నూలు పార్లమెంటు సమన్వయకర్త బుట్టా రేణుక, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రుద్ర గౌడ్‌లు వేర్వేరుగా పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ వివాదం ఇప్పుడు వైసీపీలో అంతర్గత విభేదాలకు నాంది పలికింది. ఫ్యాన్ పార్టీ నేతల మధ్య నెలకొన్న రగడ అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ కుమ్ములాటలతో వైసీపీ కార్యకర్తలు కూడా అయోమయంలో పడ్డారు. పార్టీలో అగ్రనాయకులే ఇలా వేర్వేరుగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడమేంటనీ కార్యకర్తలు నిలదీస్తున్నారు. ఇలాంటి ఘటనలు పార్టీ సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయని వైసీపీ నేతలు వాపోతున్నారు. ఇప్పటికైనా హైకమాండ్ పట్టించుకోని నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించాలని ఫ్యాన్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# బీచ్‌లో యువకుడి మృతి నెల్లూరు జిల్లాలో విషాదం

**నెల్లూరు జిల్లా** కోట మండలంలో విషాదం నెలకొంది. కోట మండలం శ్రీనివాససత్రం బీచ్‌కు స్నేహితులతో కలిసి వెళ్లిన యుగంధర్ (20) అనే విద్యార్థి మ ృతి చెందాడు. సరదాగా స్నేహితులతో సముద్ర స్నానానికి వెళ్లి అలల తాకిడికి యుగంధర్ గల్లంతయ్యాడు మ ృతుడు గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నట్లు సమా చారం . ఆదివారం మరో ఐదుగురు స్నేహితులతో కలిసి యుగంధర్ సరదాగా బీచ్‌కు వెళ్లి సముద్ర లోకి



దిగాడు. అప్పటికే ఐదుగురు స్నేహితులు మద్యం సేవించి ఉన్నట్టు తెలుస్తోంది. మద్యం మత్తులో బలమైన అలల తాకిడికి ఊపిరాడక యుగంధర్ మ ృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు . కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ హుండీకి రూ. 3.52 కోట్లు ఆదాయం

**తిరుమల :** ఏడుకొండల స్వామి కొలువుదీరిన తిరుమలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. దేశ,విదేశాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. నిన్న శ్రీవారిని 78,466 మంది భక్తులు దర్శించుకోగా 29,722 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల స్వామివారి హుండీకి రూ.3.52 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. 23న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా ఈనెల 23న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా 23వ తేదీన ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో 22వ తేదీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవని స్పష్టం చేశారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు.

# జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ:** మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆదివారంనాడు ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గతంలో 100 రోజులు పని దినాలు కల్పించిన ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో 125 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి పనిదినాలు కల్పించే లక్ష్యంతో కేంద్రం 'వీబి-జీ రామ్ జీ' బిల్లును తెచ్చింది.ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబి-జీ రామ్ జీ' బిల్లును పార్లమెంటు ముందుకు కేంద్రం తీసుకువచ్చింది. సమవేశాల చివరిరోజు లోక్‌సభలో 8 గంటల చర్చ అనంతరం



బిల్లుకు ఆమోదం లభించింది. వెంటనే రాజ్యసభకు పంపి 4 గంటల చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపారు. చర్చకు తగిన సమయం ఇవ్వలేదంటూ విపక్షాలు రాజ్యసభలో వాకౌట్ చేశాయి. ఉభయసభలు ఆమోదించిన ఈ బిల్లును రాష్ట్రపతి ఆదివారంనాడు ఆమోదించడంతో బిల్లు చట్టంగా మారింది.వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పలు సంస్కరణలకు రూపమిస్తున్న మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. అయితే.. మోడీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరున తొలగించాలనే ఉద్దేశంతో కొత్త చట్టంతో వస్తోంది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది ప్రభుత్వం. ఆదివారం బిల్లుపై ప్రెసిడెంట్ సంతకం చేశారు.

# ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్ ప్రియాంకతో సీక్రెట్ మీటింగ్


**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ రహస్య భేటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. డిసెంబరు 15న దిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దీంతో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం(2026) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో పీకే, ప్రియాంకాగాంధీ రహస్య సమావేశం లోతుపాతులపై ఓ లుక్ వేద్దాం.పీకేతో భేటీపై ప్రియాంక ఏం చెప్పారు?తాజాగా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిషోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించింది. దీనికి ప్రియాంక బదులిస్తూ.. "ఇది కూడా ఒక ప్రశ్నేనా?" అన్నారు. "కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?" అని ప్రియాంక పేర్కొన్నారు.ప్రియాంక నాయకత్వ పటిమపై పీకే అభిప్రాయమేంటి ?ప్రియాంకా గాంధీని పీకే ఎందుకు కలిశారు అనేది తెలుసుకునే ముందు, ఆమె నాయకత్వ పటిమపై పీకేకు ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలను మనం తెలుసుకోవాలి.



ప్రియాంక రాజకీయంగా ప్రతిభావంతురాలు అని గతంలో చాలాసార్లు పీకే కొనియాడారు. రాహుల్ గాంధీతో పోలిస్తే ప్రియాంకాగాంధీతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారు. సోనియా దిశానిర్దేశంలో రాహుల్, ప్రియాంక ముందుకు సాగుతున్నారు.ప్రియాంకను పీకే ఎందుకు కలిశారు?ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఈనేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయపరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.ఆ పోరాటాన్ని బలోపేతం చేయడమే మా టార్గెట్ : జన్ సురాజ్ప్రియాంకా గాంధీతో పీకే భేటీకి సంబంధించిన వివరాల గురించి జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని 'ఈటీవీ భారత్' పలు ప్రశ్నలు అడిగింది. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే కలుస్తున్నారని తెలిపారు. బిహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి పేర్కొన్నారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది వేచి చూడాలి.
బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పాట్నాకు తిరిగి చేరుకున్నారు.

# ఆర్ఎస్ఎస్‌ను బీజేపీ కోణంలో చూడటం తప్పు

**కోల్‌కతా:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్‌ను తరచు రాజకీయ కోణంలో పోల్చి చూడటం వల్ల అపార్థాలు తలెత్తుతున్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సావాల్లో భాగంగా కోల్‌కతాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్‌ను కేవలం మరో సేవా సంస్థగా చూడటం కూడా పొరపాటేనని అన్నారు. ఆర్ఎస్ఎస్‌ను బీజేపీతో పోల్చడం, రాజకీయ కోణంలో చూడటం పెద్ద పొరపాటని భాగవత్ స్పష్టం చేశారు. నైతక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన సంఘ్ సేవకులను సృష్టించడం ద్వారా ఆరోగ్యమైన సమాజం, బలమైన దేశాన్ని నిర్మించేందుకు ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.సంఘ్‌కు ఎలాంటి రాజకీయ ఎజెండా లేదని మోహన్ భాగవత్ స్పష్టత ఇచ్చారు. తమకు దేశమే తొలి ప్రాధాన్యమని, పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు సంఘ్ సేవకులు పనిచేస్తుంటారని వివరించారు. సంఘ్ కృషితో భారత్ మళ్లీ విశ్వగురువుగా నిలుస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఆర్ఎస్ఎస్ నైతిక విలువలు కలిగిన స్వయం సేవకులను తయారు చేస్తుందని, అలాంటి



వ్యక్తుల నిస్వార్థ సేవలు, విలువలతో కూడిన జీవితమే దేశ పటిష్టత, అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని చెప్పారు. భారతదేశ సనాతన సంస్కృతీ విలువలకు కట్టుబడి ఉండటం, స్వదేశీని ప్రోత్సహించడం వంటివి జాతి నిర్మాణం, జాతి భద్రతకు అనివార్యమని అన్నారు.సంఘ్ లాంటి మరో ఆర్గనైజేషన్ లేదని, పోలికలతో సంఘ్‌ను అర్థం చేసుకోవాలంటే అది అపార్థాలకే దారితీస్తుందని చెప్పారు. స్వయం సేవకుల్లో వివిధ రంగాలకు చెందినవారున్నారని, కొందరు రాజకీయాల్లోనూ, కొందరు అధికారంలోనూ ఉన్నారని చెప్పారు. ఆకారణంగానే చాలామంది బీజేపీ కోణంలోంచి సంఘ్‌ను చూస్తుంటారని, అయితే అది పొరపాటని వివరించారు. సంఘ్‌ను అర్థం చేసుకోవాలంటే సంఘ్ గురించి తెలుసుకుని, నేరుగా అవగాహన చేసుకుని, ఆ అనుభూతిని పొందినప్పుడే తెలుస్తుందన్నారు. కేవలం బయట నుంచి చూసి అవగాహన చేసుకోవడం కుదరదని, ఎందుకంటే ఎవరి దృష్టికోణం వారికి ఉంటుందని అన్నారు. పేదల అభ్యున్నత, హిందూ సమాజ పరిరక్షణకు సంఘ్ పనిచేస్తోందని చెప్పారు.

# మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు


**భోపాల్:** మధ్యప్రదేశ్ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను ఇది మించిపోయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న అప్పులపై ఆ రాష్ట్ర మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భోపాల్‌లోని కుషాభావు ఠాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్తర, మధ్య రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశం జరిగింది.కాగా, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి కైలాష్ విజయవర్గియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను అప్పులు మించిపోవడంపై



ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించిందని మంత్రి కైలాష్ విజయవర్గియా అంగీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాంతాల అభివృద్ధికి నగరాలు బాధ్యత వహించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అమృత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలకు కేంద్ర సహాయం మరింత అవసరమని అన్నారు.

# అనంత పద్మనాభస్వామి ఆలయంలో కలకలం

**కేరళ:** కేరళలోని తిరువనంతపురం శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలో కలకలం రేగింది. స్మార్ట్ కళ్లజోడు పెట్టుకుని ఆలయంలోకి ప్రవేశించిన విదేశీ భక్తుడు.. దాని సాయంతో లోపలి రికార్డు చేసేందుకు ప్రయత్నించాడు. దీన్ని గమనించిన భద్రతా సిబ్బంది అప్రమత్తమై.. అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. డిసెంబరు 20న శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటనలో నిందితుడ్ని సింగపూర్‌లోని నార్త్‌షోర్ డ్రైవ్‌కు చెందిన తిరునీపనార్ (49)గా గుర్తించారు. తిరునీపనార్‌ను శ్రీలంక సంతతికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలోకి శనివారం ఉదయం 9.25 గంటల సమయంలో తిరునీపనార్ కెమెరా అమర్చిన స్మార్ట్ కళ్లజోడు ధరించి ప్రవేశించాడు. అనంతరం లోపల వీడియో రికార్డు చేయడం మొదలుపెట్టాడు. ఆలయ ఉత్తరంవైపు, తులాభారం మండపం, సహా ఇతర ప్రదేశాలను వీడియోలో బంధించాడు. అతడి చర్యలను గుర్తించిన సెక్యూరిటీ వెంటనే అలర్ట్ అయి అదుపులోకి తీసుకుంది. అనంతరం స్థానిక



పోలీసులకు అప్పగించారు. ఆలయ అధికారుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడికి నోటీసులు ఇచ్చి వదిలిపెట్టిన పోలీసులు.. డిసెంబర్ 21న విచారణకు రావాలని ఆదేశించారు.శ్రీలంక సంతతికి చెందిన తిరునీపనార్ కేరళలో పర్యాటక ప్రదేశాలను చూసేందుకు వచ్చినట్టు పోలీసులు తెలిపారు. అయితే, పద్మనాభస్వామి ఆలయంలో ఇలాంటి సంఘటన జరగడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో గుజరాత్‌కు చెందిన సురేంద్ర షా అనే వ్యక్తి ఆలయం లోపలి వీడియో తీయడానికి ప్రయత్నించడంతో భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. కుటుంబంతో కలిసి ఆలయ సందర్శనకు వచ్చిన అతడు స్మార్ట్ కళ్లజోడు పెట్టుకుని ప్రవేశించాడు. కాగా, 8వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయంలో టన్నుల కొద్దీ బంగారం, వజ్రాలు, విగ్రహాలు 2011లో బయటపడటంతో ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఆలయ నేలమాళిగలోని ఆరు గదుల్లో అపార సంపదలు బయటపడ్డాయి. అయితే, ఐదు గదులను తెరవగా.. ఆరో గది మాత్రం తెరవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆ గది తలుపులపై నాగబంధనం ఉందని, తెరిస్తే అరిష్టమనే ప్రచారం కూడా జరిగింది.

# మహారాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం



**ముంబై:** మహారాష్ట్ర లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. బీజేపీ సారథ్యంలోని మహాయుతి , విపక్ష మహావికాస్ అఘాడి ఈ ఎన్నికల్లో పోటీ పడగా, మహాయుతి కూటమి ముఖ్యంగా బీజేపీ తిరుగులేని అధిక్యత చాటుతోంది. మొత్తం 288 స్థానిక సంస్థలకు (246 మున్సిపల్ కౌన్సిళ్లు, 42 నగర పంచాయతీలు) రెండు దశలుగా డిసెంబర్ 2, డిసెంబర్ 20న పోలింగ్ జరుగగా, ఆదివారం ఉదయం 10 గంటలకు కౌంటింగ్ మొదలైంది.మధ్యాహ్నం 3 గంటల వరకూ వెలువడిన ఫలితాల సరళి ప్రకారం, మహాయుతి కూటమి 214 స్థానాల్లో గెలుపును ఖాయం చేసుకోగా, బీజేపీ 118 స్థానాల్లో ఆధిక్యత కొనసాగిస్తోంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 59 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 37 స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నాయి. విపక్ష మహాకుటమి 49 స్థానాల్లో ఆధిక్యతలో ఉంది. కూటమిలోని కాంగ్రెస్ 32 స్థానాల్లో అధిక్యత సాగిస్తోంది.కాగా, ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే జనవరి 15న జరిగే బీఎంసీ సహా 29 కార్పొరేషన్ల ఎన్నికలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మీరు మా హృదయాల్లో ఎప్పటికీ ఉంటారు



**బంగ్లాదేశ్ :** భారతదేశ వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ ఆదర్శాలను తాము ముందుకు తీసుకెళ్తామని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ అన్నారు. హాదీ అంత్యక్రియల్లో పాల్గొన్న యూనస్.. అక్కడున్న వేలాది మందిని ఉద్దేశించి ప్రసంగించారు.'ఉస్మాన్ హాదీ నేను మీకు వీడ్కోలు చెప్పేందుకు ఇక్కడకు రాలేదు. బంగ్లాదేశ్ ఉన్నంత కాలం ఈ దేశ ప్రజలందరి హృదయాల్లో మీరు ఉంటారు. అక్కడి నుంచి నిన్ను ఎవరూ తొలగించలేరు. నువ్వు మాకు చెప్పిన మాటను నెరవేరుస్తామని ప్రమాణం చేస్తున్నా. దేశ ప్రజలందరూ మీ ఆదర్శాలను కొనసాగిస్తారు' అని యూనస్ వ్యాఖ్యానించారు.హాదీ ప్రేమ, మానవత్వం, ప్రజలతో కలిసిపోయే విధానాన్ని యూనస్ ప్రశంసించారు. ఈ దేశం మరచిపోలేనీ మంత్రాన్ని హాదీ తమకు ఇచ్చారని, అది ఎప్పటికీ తమ చెవుల్లో ప్రతిధ్వనిస్తుందని అన్నారు. ప్రపంచం ముందు బంగ్లా తలెత్తుకుని ఉంటుందని, ఎవరి వద్ద తలవంచదని వ్యాఖ్యానించారు. ఈ సందరరేగా ఎన్నికల్లో పాల్గొనాలనే హాదీ అకాంక్ష గురించి గుర్తుచేశారు.కాగా షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు గత ఏడాది విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో హాదీ కీలకపాత్ర పోషించాడు. ఈనెల ఆరంభంలో గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడి చేశారు. దాంతో ఆయన చికిత్స పొందుతూ మృతిచెందాడు. హాదీ మృతితో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు.

# దక్షిణాఫ్రికాలో కాల్పుల కలకలం 9 మంది మృతి



**దక్షిణాఫ్రికా:** మరోసారి కాల్పులు కలకలం రేపాయి. జోహెన్నెస్‌బర్గ్() ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని ముష్కరులు జరిపిన ఈ కాల్పుల్లో 9 మంది మృతి చెందారు. ఆ దేశంలో ఈ నెల 6న ఇదే తరహాలో ప్రిటోరియా(సమీపంలో కాల్పులు జరగ్గా.. తాజా ఘటన రెండోది. ఈ ఘటనతో అక్కడ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు అధికారులు.జోహెన్నెస్‌బర్గ్ శివారులోని బంగారు గనుల ప్రాంతం బెకర్స్‌డాల్( టావెర్న్ టౌన్‌షిప్‌లో ఈ దారుణం చోటు చేసుకుందని అక్కడి అధికారులు వెల్లడించారు. సుమారు డజను మందితో కూడిన గుంపు ఈ కాల్పులకు తెగబడగా.. ముగ్గురు చిన్నారులు సహా 9 మంది చనిపోయారని, మరో 10 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నాడమని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. అయితే.. ఈ కాల్పులకు కచ్చితమైన కారణాలేవీ తెలియరాలేదని వారు అన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్టు స్పష్టం చేశారు.రెండు వాహనాల్లో అక్కడకు చేరుకున్న దుండగులు.. తొలుత ఓసారి కాల్పులు జరిపారు. దీంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు తీశారు. పారిపోయేందుకు ప్రయత్నించగా.. మరోసారి కాల్పులకు దిగారు. అయితే.. అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఈ కాల్పులు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్, సెప్టెంబర్ నెలల మధ్యలో రోజుకు సగటున 63 మంది ప్రాణాలు కోల్పోయారని అక్కడి నివేదికలు వెల్లడించాయి.

## పోలియో రహిత దేశంగా గుర్తింపు తెచ్చే బాధ్యత మనదే.ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర.




**దేవీ పట్నం** అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని దేవారం గ్రామ పంచాయితీలోని పోతవరం,దేవారం గ్రామాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా శరభవరం,దేవారం ఎంపిటిసి మరియు వైఎస్ఆర్సీపీ యూత్ కన్వీనర్ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ...భారత దేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు తెచ్చే బాధ్యత మన అందరిపై ఉందన్నారు.పోలియో ఇప్పటికే కొన్ని దేశాలలో ఉంది కాబట్టి అది మళ్ళీ తిరిగి రావచ్చు.మీ పిల్లల సంపూర్ణ రక్షణకు చర్యలు తీసుకోవాలి కావున ప్రతి తల్లి 0 టు 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలందరి నిండు జీవితానికి ప్రతి సారి రెండు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,తెల్లం కామాన్న దొర,తెల్లం అనిల్ కుమార్ దొర,పంచాయితీ గుమస్తా అడబాల పుల్లారావు,మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో రహిత దేశంగా గుర్తింపు తెచ్చే బాధ్యత మనదే మండల కన్వీనర్ టి ఆర్ తిప్పేస్వామి.




**శెట్టూరు మండలం డిసెంబర్ 21**అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండల పరిధిలోని ములకలేడు గ్రామ పంచాయితీలోని గ్రామాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా శెట్టూరు మండలం కన్వీనర్ ములకలేడు గ్రామవాసి టీఆర్ఎస్ స్వామి మాట్లాడుతూ...భారత దేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు తెచ్చే బాధ్యత మన అందరిపై ఉందన్నారు.పోలియో ఇప్పటికే కొన్ని దేశాలలో ఉంది కాబట్టి అది మళ్ళీ తిరిగి రావచ్చు.మీ పిల్లల సంపూర్ణ రక్షణకు చర్యలు తీసుకోవాలి కావున ప్రతి తల్లి 0 టు 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలందరి నిండు జీవితానికి ప్రతి సారి రెండు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ములకలేడు గ్రామపంచాయతీ సెక్రటరీ ఆర్ జగదీష్, సర్పంచ్ లక్ష్మీ నాగరాజు, మాజీ ఎంపీటీసీ ఆర్ బొమ్మయ్య, మరియు టిడిపి నాయకులు సుబ్బు మాజీ డీలర్ డిడి మూర్తి, హెల్త్ డిపార్ట్మెంట్ సభ్యులు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## స్థానిక విద్యానగర్ బిషప్ హౌస్ నందు మోస్ట్ రెవ. తండ్రి బిషప్ పొలిమేర జయరావు ఆధ్వర్యంలో సేమీ క్రిస్టమస్




**ఏలూరు, డిసెంబర్ 21** ముందస్తుగా జరిగిన క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటుచేసిన "తేనేటి విందు" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అప్పలనాయుడు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈ యు డి ఏ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏ ఎం సీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జుంజు మోసెస్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కాంగ్రెస్ నాయకులు రాజనాల రామ్మోహన్ రావు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, జనసేన నగర అధ్యక్షులు వీరంకి అంజిత్ కుమార్ (పండు), నాయకులు రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, జనసేన రవి మరియు వివిధ హోదాలలో ఉన్న పాస్టర్లు, అధికారులు నాయకులు పాల్గొన్నారు

## పోలియో రహిత దేశంగా గుర్తింపు తెచ్చే బాధ్యత మనదే




**అల్లూరి జిల్లా** అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామపంచాయతీ లోని గ్రామాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఆధ్వర్యంలో పోలియో చుక్కలు కార్యక్రమం ప్రారంభించారు. అలాగే భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు తెచ్చే బాధ్యత మన అందరిపై ఉంది. పోలియో ఇప్పటికీ కొన్ని దేశాల్లో ఉంది. కాబట్టి అది మళ్లీ తిరిగి రావచ్చు. పిల్లలు సంపూర్ణ రక్షణ చర్యలు తీసుకోవాలి. కావున ప్రతి తల్లికి 0 %శీ% 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలందరికీ నిండు జీవితానికి ప్రతిసారి రెండు పోలియోచుక్కలు తప్పనిసరిగా వేయించాలని హెల్త్ డిపార్ట్మెంట్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ఎల్లవరం గ్రామపంచాయతీ సెక్రటరీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్స్, కూటమి నాయకులు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నవరం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో 53 కేజీల భారీ కేక్ కటింగ్




**ఎన్టీఆర్ జిల్లా** బిజగ్గయ్యపేట మండలం, అన్నవరం గ్రామంలో ప్రియతమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వైయస్ఆర్ సీపీ శ్రేణులు, అభిమానులు, పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ..సంక్షేమ రథసారథి అంటే జగన్మోహన్ రెడ్డి ని ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన నాయకుడు అని గుర్తు చేసుకుంటూ ప్రజల తరఫున జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల, అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

**(22 డిసెంబర్ : "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం" సందరరేగా)**

భారతీయ గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి సందరరేగా 2012లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటనకు స్పందనగా ప్రతి ఏట 22 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా విద్యాలయాలు, యూనివర్సిటీలు, పౌరసమాజం ఘనంగా "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం (నేషనల్ మ్యాథమాటిక్స్ డే)" నిర్వహించడం కొనసాగుతున్నది. మానవ జీవన విధానంతో పాటు శాస్త్రసాంకేతిక అభివ ృద్ధికి గణితశాస్త్రం నిర్వహిస్తున్న పాత్రను ప్రచారం చేయడం, యువతతో పాటు విద్యార్థిలోకంలో రామానుజన్ సూర్తిని రగల్చడానికి జాతీయ గణితశాస్త్ర దినం దోహదపడే విధంగా నిర్వహించడం జరుగుతోంది. అతి క్లిష్టమైన సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణులు, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, పార్టీషన్ థియరీ, రామానుజన్ నెంబర్ లాంటి పలు గణిత సూత్రాలను ప్రతిపాదించిన శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభకు ప్రపంచ గణిత శాస్త్రవేత్తలు సహితం తమ అంగీకారాన్ని తెలుపడంతో భారతీయులందరికీ గర్వకారణం.

ఉన్నత పాఠశాల విద్యను సహితం చక్కగా అభ్యసించని బాల గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చూపిన గణిత ప్రతిభ మనల్ని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది.

22 డిసెంబర్ 1887న నేటి తమిళ నాడు ఈరోడ్ పట్టణంలోని తమిళ అయ్యంగార్ బ్రాహ్మణ కుటుంబంలో కమలతమ్మల్ - కుప్పుస్వామి దంపతులకు జన్మించిన శ్రీనివాస రామానుజన్ చిన్నతనం నుంచే స్వయం-శిక్షణతో గణితంలో రాణించడం జరిగింది. పాఠశాల విద్యను కూడా ఒక పద్ధతిలో అభ్యసించక పోవడం, ఇతర సబ్జెక్టుల్లో మక్కువ చూపకపోవడంతో ఎలాంటి పట్టా పొందలేక పోయారు. తన 11వ ఏటి నుంచే త్రికోణమితి, జ్యామితి లాంటి గణిత అంశాల్లోఅత్యంత ప్రతిభ కనబర్చుతూ పలు గణిత ప్రతిపాదనలు చేస్తూ అనేక గుర్తింపులు పొందడం జరిగింది. మద్రాస్ యూనివర్సిటీ నుంచి స్కాలర్‌షిప్ పొందిన రామానుజన్ ఇతర సబ్జెక్టుల్లో ఆసక్తి చూపకపోవడంతో డిగ్రీ పొందలేకపోయారు. 1911లో ఇండియన్ మ్యాథ్స్ జర్నల్‌లో పరిశోధన వ్యాసాన్ని సమర్పించినా రామానుజన్ ప్రపంచ గణిత మేధావుల ద ృష్టిని ఆకర్షించగలిగారు.

1913లో బ్రిటీష్ గణిత శాస్త్రవేత్త జిహెచ్ హార్డీ ద ృష్టిని ఆకర్షించిన శ్రీనివాసన్ రామానుజన్ కేంబ్రిడ్జ్ ట్రినిటీ కళాశాల స్కాలర్‌షిప్‌ను పొంది 1914లో ఇంగ్లాండ్‌కు చేరి హార్డీతో కలిసి గణిత పరిశోధనలు చేయడం ప్రారంభించాడం, తాను ప్రతిపాదించిన గణితశాస్త్ర సిద్ధాంతాలు పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం కావడం, 1918లో రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ సభ్యత్వం పొందడం జరిగింది. 1917లో టిబీ సోకడం, అనారోగ్యాల పాలుకావడంతో 1919లో భారత్‌కు తిరిగి వచ్చారు. తన 32వ ఏట 26 ఏప్రిల్ 1920 రోజు తుది శ్వాస విడిచిన రామానుజన్ రాసిన మూడు నోట్‌బుక్స్‌లో ప్రతిపాదితమయిన పలు గణిత అంశాలు నేటికీ శాస్త్రవేత్తలకు నేటికీ కొరకరాని కొయ్యలుగానే మిగిలిపోయాయి.

రామానుజన్ 138వ జన్మదిన వేడుకల శుభవేళ నేడు సమస్త భారత పౌర సమాజంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత గణితవేత్తలా సహితం శ్రీనివాసన్ ప్రతిభకు సలాంలు కొడుతున్నారు. మూడు దశాబ్దాల కొద్ది కాలం పాటు మాత్రమే జీవించిన రామానుజన్ ప్రపంచ గణితశాస్త్ర పేజీల్లో సుస్థిర స్థానాన్ని పదిల పరుచుకొని ప్రపంచ యువతకు మార్గదర్శకులుగా, గణితశాస్త్ర అధ్యయన శీలురకు కూడా దేదీప్యమాన దారి దీపంగా నిలుస్తున్నారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## ఎస్ఎల్‌పిఎల్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పబ్లిక్ స్పీకింగ్

**జగిత్యాల :** విద్యార్థుల్లో ప్రజాభాషణ (పబ్లిక్ స్పీకింగ్) నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఎస్ఎల్‌పిఎల్ ( శ్రద్ధ లార్న్వేషన్ ప్రైవేట్ లిమిటెడ్) ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్టూడెంట్ అంబాసడర్ ప్రోగ్రామ్ ను జగిత్యాల పట్టణంలోని ఈషా స్కూల్ ఆఫ్ నాలెడ్జ్ , గౌతమ హైస్కూల్లో లో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భాషలు అలాగే గణితం, సైన్స్, సోషల్ వంటి ప్రధాన కోర్ సబ్జెక్టుల నుంచి అంశాలు, టాపిక్స్‌పై విద్యార్థులు కెమెరా ముందు ప్రేక్షకుల సమక్షంలో స్వేఛగా మాట్లాడేలా ప్రోత్సహించారు. ముఖ్యంగా ఇలాంటి ప్రోగ్రామ్ ద్వారా ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్పష్టమైన భావవ్యక్తీకరణ, వేదికపై మాట్లాడే నైపుణ్యాలు గణనీయంగా మెరుగుపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు చేసిన ప్రసంగాల వీడియోలను వరల్డ్



ఆఫ్ విస్డం మొబైల్ అప్లికేషన్లో,అలాగే ఎస్ఎల్‌పిఎల్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో పొందుపరచనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ వీడియోలు ఇతర విద్యార్థులకు కూడా నేర్చుకునే వేదికగా ఉపయోగపడతాయని సంస్థ నిర్వాహకులు అన్నారు. ఎస్ఎల్‌పిఎల్ మేనేజ్‌మెంట్ టీమ్‌లోని డైరెక్టర్లు ప్రత్యూష ప్రబల , రమేష్ మామిడాల లు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించడానికి చేపట్టిన ఈ ప్రోగ్రాంకు పాఠశాలల ఉపాధ్యాయులు ఎంతో సహకారం అందించారని, అలాగే విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించారన్నారు. పాఠశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి ప్రజాభాషణ కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా విద్యార్థులను ధైర్యంగా తమ ఆలోచనలను వ్యక్తపరచగల వక్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను ఎస్ఎల్‌పిఎల్ కొనసాగించనుందని తెలియజేశారు.

## గూడూరు లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలు

**సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైసీపీ నేతలు**
**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్**

**గూడూరు** తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు.జగన్ జన్మదినం సందర్భంగా గూడూరు,చిల్లకూరు, కోట,వాకాడు, చిట్టమూరు మండలాల్లో వైసీపీ నేతలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.గూడూరు పట్టణంలో స్థానిక బనిగిసాహెబ్ పేట ప్రాంతంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయ కర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైకాపా సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సనత్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో జగన్ జన్మదినం సందరరేగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ మాజీ సీఎం జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం విశ్రాంత ఉద్యోగుల భవనంలో జగనన్న సేవా సమితి ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యురాలు యామిని,పార్టీ నాయకులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి అద్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్



ప్రారంభించారు.నాయకులు,కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు.పలువురు వైసీపీ కార్యకర్తలు,అభిమానులు స్వఛ్ఛందంగా రక్తదానం చేశారు.అనంతరం గడియారం స్థంభం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది.ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జనం గుండెల్లో జగన్ ఉన్నారని తెలిపారు.ఆయన పుట్టిన రోజు సందరరేగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం శు భపరిణామమని పేర్కొన్నారు.తండ్రి వైఎస్సార్ అడుగుజాడల్లో జగన్మోహన్ రెడ్డి నడుస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి



ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణతో రాష్ట్ర ప్రభుత్వాన్ని జగన్ పునరాలోచనలో పడవేశారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఈ సందరరేగా వ్యాఖ్యానించారు.జగన్ హయాంలో 17 వైద్య కళాశాలలను తీసుకొచ్చారని, చంద్రబాబు హయాంలో ఒక్క వైద్య కళాశాలను అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ కుమారుడు రేవంత్, పార్టీ నాయకులు నాశిన నాగులు, బత్తిన విజయకుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, మండ్ల సురేష్ బాబు, మండ్ల రాజేష్ కుమార్, చోళవరం గిరిబాబు, షేక్ సుభాన్, గారా వంశీ ఇంకా పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వత్సవాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం

**కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలి**
**బినిబద్ధతతో పనిచేసే వారికే పార్టీ పదవులుః- జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

. **ఎన్టీఆర్ జిల్లా** వత్సవాయి గ్రామంలో వాసవి కళ్యాణ మండపం నందు మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకులు సమావేశంలో మండల పార్టీ నూతన కమిటీలు, అనుబంధ విభాగాలు త్వరితగతిన పూర్తి చేయాలని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులకు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపే తానికి ఐక్యతతో కృషి చేయాలని, పట్టణంలో ప్రతి గ్రామంలో



కమిటీలు వేసి నిబంధనతో పని చేసే వారిని నియమించు కోవాలని,నాయకులు కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపే తానికి కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు యేసుపోగు దేవమణి-శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మెట్టుకోలు నరేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుక్కల శ్రీధర్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు నరమనేని వెంకటేష్, నియోజవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ సర్పంచులు, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లార్తి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి

**ఆలూరు డివిజన్ డిసెంబర్ 21** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామం లో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరుకు సర్పంచ్ కురువ చామండిశ్వరి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగనన్న జన్మదినం సందర్భంగా ఎల్లార్తి హజరత్ షేక్షవలి సాహెబ్ హోజరత్ షాషావలి సాహెబ్ దర్గా సన్నిదానం లో అన్నదానం చేశారు. అలాగే కేక్ కట్ చేసి సంబరాలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ రాబోయే 2029 ఎన్నికలో జగనన్న ముఖ్యమంత్రి అవుతాడు మళ్ళీ రాజన్న రాజ్యం వస్తుంది ఈ కార్యక్రమం లో దరగప్ప ఈరన్న రాజా మరిమల్ల మానాన్ రవి ముజముల్లా మొహమ్మద్ మల్లి అమరేష్ వడ్డే ఈరన్నబాషా నాయకులు పాల్గొన్నారు




# పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహణ

**ఏలూరు,డిసెంబర్ 21** ఏలూరు,5 వ డివిజన్ చెంచులకాలనీలోని బూత్ నెంబర్ 8 నందు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ.ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించిన రెడ్డి అప్పల నాయుడు దాసరి ఆంజనేయులు. పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.. దీనిలో భాగంగా స్థానిక 5 వ డివిజన్ చెంచులకాలనీ లోని బూత్ నెంబర్ 8లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజల సహకారం, అవగాహన అత్యంత



అవసరమని తెలిపారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, ఉచితంగా అందిస్తున్నామని పేర్కొంటూ, ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు అందేలా అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెంచులకాలనీలోని 8 వ నెంబరు బూత్ లో ఈరోజు సుమారు 166 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. పోలియో చుక్కలు వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా ఆయన తెలిపారు. ప్రతి



బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలని సంకల్పంతో ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందన్నారు.రాష్ట్ర మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ పల్స్ పోలియో శిబిరాలలో ఐదు సంవత్సరాల వయసులోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, వైద్య సిబ్బంది గ్రామాలలో ఐదేళ్ల లోపు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయించేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ్రమంలో చిన్నారి చైరస్వి చౌదరి పుట్టినరోజు వేడుకలు: అన్నదానంతో చాటుకున్న మానవత్వం

**చిట్వేల్, డిసెంబర్ 21** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం, చిట్వేల్ మండల పరిధిలోని రాపూర్ రోడ్డు, తిమ్మాయపాలెం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న దత్తగిరి నారాయణ తపోవణ అభయాంజనేయ స్వామి ఆశ్రమం లో ఆదివారం ఒక విశేష సేవా కార్యక్రమం చోటుచేసుకుంది. కందులవెంకట నారాయణ, తేజస్విత దంపతుల కుమార్తె కందుల చైరస్వి చౌదరి పుట్టినరోజును పురస్కరించుకుని ఆశ్రమంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

-అన్నదానం - కూరగాయల పంపిణీ:

పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా, సేవా దృక్పథంతో నిర్వహించాలని నిర్ణయించుకున్న కందుల కుటుంబ సభ్యులు ఆశ్రమవాసులకు మధ్యాహ్నం రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. కేవలం అన్నదానమే కాకుండా, ఆశ్రమ అవసరాల కోసం సరిపడా తాజా కూరగాయలను కూడా పంపిణీ





చేశారు. చిన్నారి చైరస్వి అక్క ఉన్నిక చౌదరి స్వయంగా ఆశ్రమంలోని పెద్దలకు భోజనం వడ్డించి తన సేవా గుణాన్ని చాటుకోవడం అందరినీ ఆకట్టుకుంది.పీఠాధిపతి నాగేశ్వరమ్మ ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి నాగేశ్వరమ్మ మాట్లాడుతూ.నేటి యువత, పిల్లల తల్లిదండ్రులు పుట్టినరోజు వేడుకలను ఇలా ఆశ్రమాల్లో జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల ఆశ్రమంలోని నిస్సహాయులకు ఎంతో తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. చైరస్వి భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆ దేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఆశ్రమంలోని పెద్దలందరూ చిన్నారిని దీవించారు.ఈ సేవా కార్యక్రమంలో కందుల శివకుమార్, చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు మరియు పెద్దలు పాల్గొన్నారు.

# పేటలో సిసి కెమెరాలున్నాయి తస్మాత్ జాగ్రత్త ....

### సిపి ప్రత్యేక శ్రద్ధతో సిసి కెమెరాలతో యాభై శాతం నేరలకు చెక్....
### జగ్గయ్యపేట సిసి కెమెరాల మూడో కన్ను క్లిక్ తో దొరుకుతున్న నేరగాళ్లు....

**ఎన్టీఆర్ జిల్లా** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా నేరాలు నివారణ కోసం మూడో నేత్రం అయిన సిసి కెమెరాల ఏర్పాటు ను ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది.దీనిలో భాగంగా యన్.టి.ఆర్ జిల్లా విజయవాడ పోలీసు కమీషనర్(సిపి) యస్.వి రాజశేఖర బాబు ఐపియస్ ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలో సుమారు 10 వేలకి పైబడి సిసి కెమెరాలను ఏర్పాటు చేసి,వాటిని మెయింటనెన్స్ చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా జగ్గయ్యపేట పోలీసు సర్కిల్ పరిధిలో సుమారు 1423 సిసి కెమెరాలను 2025 మార్చి నెలలో హెూంశాఖ మంత్రి వంగలపుడి అనిత,రాష్ట్ర డిజిపి,యన్.టి.ఆర్ జిల్లా సిపి,స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లతో ప్రారంభించడం జరిగింది.దీనితో యన్.టి.ఆర్ జిల్లా సిపి యస్.వి రాజశేఖర బాబు ఐపియస్ ప్రత్యేక శ్రద్ధతో గత సంవత్సరం నేరాల కన్న ఈ సంవత్సరం 50 శాతం మేర నేరాలు తగ్గాయని జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వరరావు మీడియాకు తెలియజేసారు.జగ్గయ్యపేట




సర్కిల్ పరిధిలో నిఘా నేత్రాలు పటిష్టంగా పని చేయడం తో జగ్గయ్యపేట నియోజకవర్గంలో దొంగతనాలు,చైన్ స్నాచింగ్స్, మిస్సింగ్,యాక్సిడెంట్స్ లను సిసి కెమెరాల ఒక్క క్లిక్ తో గంటల వ్యవధిలో నేరాలను చేధించడం జరిగిందని సిఐ పి వెంకటేశ్వర రావు తెలియజేశారు.అదే విధంగా జగ్గయ్యపేట ప్రాంతం రాష్ట్ర సరిహద్దు అవ్వడంతో మర్డర్ కేసులో కూడా చనిపోయిన వారిని,చంపబడిన వారిని నిఘా నేత్రాలు వల్ల వెంటనే గుర్తించి కేసు నమోదు చేసి,వారిని అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు జగ్గయ్యపేట ప్రజలు,స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్,వ్యాపార వర్గాల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం,సిపి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం,సర్కిల్ యస్ఐలు,పోలీసు సిబ్బంది సహకారంతో నేరాలను అరికట్టడమే కాకుండా బాదితులకు సత్వరమే న్యాయం చేయడం జరిగింది. సురక్షా ప్రోగ్రాం లో భాగంగా ప్రధాన మెయిన్ జంక్షన్ లలో, సురక్షా డివైన్ ప్రోగ్రాం లో ప్రార్థనా స్థలాలు,విద్యా సంస్థలు వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలను ,మహిళల పై జరుగుతున్న దాడులను అరికట్ట గలిగామని సిఐ పి వెంకటేశ్వరరావు తెలియజేశారు.యన్.టి.ఆర్ జిల్లాలో పోలీసు కమీషనర్(సిపి) యస్.వి రాజశేఖర బాబు ఐపియస్ సిసి కెమెరాల ఏర్పాటు,వాటి నిర్వహణని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో వాటిని పూర్తి స్థాయిలో ఆచరణలో పెట్టడంతో నేరాలను వెంటనే చేదించి నేరాలను తగ్గించగలిగామని,నేరాల నివారణ లో మొదటి స్థానంలో జగ్గయ్యపేట సర్కిల్ నిలబడిందని ఆయన అన్నారు.జగ్గయ్యపేట సర్కిల్ నిఘా నేత్రాల పరిధిలో ఉండటంతో నేరాలు చేయాలంటే నేరగాలకు సిసి కెమెరాలు చెక్ పెట్టడం మూలానా విచారణ పోలీసు శాఖ కు సులభతరం అయిందని,జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో నేరాగాలు నేరాలు మానుకోకపోతే సిసి కెమెరాలే నేరగాల ను పట్టిస్తుందని,నేరగాలకు తస్మాత్ జాగ్రత్త అని సిఐ పి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

# చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా** జగ్గయ్యపేట పట్టణ పరిధిలోని మిట్టగూడెం లో గల ఎంపీపీ పాఠశాల నందు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, ఆధునిక వైద్య సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.అదేవిధంగా విద్య, యువత, ఉపాధి




శాఖలతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి నారా లోకేష్ బాలల ఆరోగ్యం, మాతా శిశు సంరక్షణ, పాఠశాల స్థాయి ఆరోగ్య కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో రాష్ట్ర వైద్య శాఖ మరింత చురుకుగా పనిచేస్తోందని, పల్స్ పోలియో వంటి నివారక వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది నియామకం, మందుల లభ్యత, వైద్య సేవల నాణ్యత పెంపుపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను క్రమం తప్పకుండా వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూరి_్తగా నివారించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో బారిన పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు షేక్ మదార్ సాహెబ్, ముల్లపూడి అప్పారావు, షేక్ అక్బర్, కావేటి కృష్ణ, కావేటి కోటి, మార్తి అచ్చయ్య, నీలం శివ, ఉద్దగిరి గోపి, డాక్టర్ కే. వాసంతి, డాక్టర్ షేక్ షైలా, పి. ఝూనకిదేవి, ఇతర వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో దినోత్సవం: కేంద్రంలో పాల్గొన్న డీఎస్పీ శ్రీనివాసరావు.....





**రేణిగుంట డిసెంబర్ 21**దేశవ్యాప్తంగా పోలియో నిర్మూలన లక్ష్యంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రేణిగుంట పంచాయతీ కార్యాలయం సమీపంలోని పల్స్ పోలియో కేంద్రంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్ల లోపు ప్రతి ఒక్క పిల్లవాడికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందని డీఎస్పీ తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం కూడా పిల్లల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు.

## గూడూరు పోలీస్ పెట్రోల్ బంక్ లో ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ స్టాల్ ను ప్రారంభించిన డిఎస్పీ గీతా కుమారి






**గూడూరు** తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో ఏర్పాటై ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్ లో ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ స్టాల్ ను డిఎస్పీ గీతా కుమారి ఆదివారం నాడు ప్రారంభించారు. మీకోసం మీ కుటుంబం కోసం వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.కేవలం ఐఎస్ఐ మార్క్ కలిగిన నాణ్యమైన హెల్మెట్లు సరసమైన ధరలకే అందుబాటులోకి తీసుకొచ్చామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.వాహనదారుల ప్రాణ రక్షణ ప్రధాన లక్ష్యంగా, రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాలను నివారించాలనే ఉద్దేశ్యంతో పోలీస్ పెట్రోల్ బంక్ నందు హెల్మెట్ స్టాల్ ను ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ గీతాకుమారి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఒకటో పట్టణ సిఐ శేఖర్ బాబు, ఎస్సై మనోజ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయించండి, పిల్లలను అంగవైకల్యం నుంచి కాపాడండి.ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్.



**ఏలూరు జిల్లా** :లింగపాలెం మండలం కె గోకవరం పీహెచ్సీ నందు నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొని చిన్నారుల కు పోలియో చుక్కలు వేసిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు, ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు జిల్లా సర్వేలెన్స్ అధికారి నరేంద్ర కృష్ణ, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి ప్రవర్తనతోనే షీట్లు తొలగింపు - రౌడీషీటర్లకు పోలీసుల హెచ్చరిక

**ఎన్టీఆర్ జిల్లా** జగయ్యపేట పట్టణంలోని జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలో, సీఐ సర్ శ్రీ పి. వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి. రాజు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల




ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకుండా, శాంతి-భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టంగా సూచించడం జరిగింది.మంచి ప్రవర్తనతో పాటు మంచి చరిత్ర కలిగి ఉన్న వారికి రౌడీ షీట్లు తొలగించబడతాయని తెలియజేస్తూ, సమాజంలో బాధ్యతాయుతంగా మెలగాలని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే చట్టాన్ని అతిక్రమించి ఏవైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

## ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలి: మల్లెం హేమంత్ కుమార్




**చిట్వేల్, డిసెంబర్ 21** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి జోనల్ అధ్యక్షుడు మల్లెం హేమంత్ కుమార్ పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి బిడ్డకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలంటే పోలియో రహిత సమాజం అవసరమని, ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు చుక్కల మందు వేయించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని ఆయన హితవు పలికారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శ్రావణి, రమాదేవి, గడిచిపాటి ప్రకాష్ మరియు ఇతర స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**ఏలూరు జిల్లా :** వేడుకలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోను, నగరంలోను అత్యంత ఘనంగా నిర్వహించారు. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి, ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు అందించి, రక్తదాన, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.



# శంకరపట్నం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పరుశరాములు



**శంకరపట్నం డిసెంబర్/21** శంకరపట్నం మండల సర్పంచుల సమావేశం ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం సమావేశం నిర్వహించి,బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొయ్యడ పరుశరాములు,ఉపాధ్యక్షులుగా గోదారి రాజేంద్రప్రసాద్,కొయ్యడ కుమార్,పూదరి రాజు,తాళ్లపల్లి మొగిలి,మాదారపు విద్యసాగర్ రావు,ప్రధాన కార్యదర్శిగా నేలవేణి మహేష్,కోశాధికారిగా మాడ సుజాత,నేదురు పవన్,సంయుక్త కార్యదర్శిగా నూనె రమ నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి,సమ్మిరెడ్డి,సంజీవరెడ్డి,గజ్జెల హనుమంతు,మోత్కూరి సమ్మయ్య,శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని గజమాలతో సత్కరించిన యాతవాకిళ్ళ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్



**హుజూర్నగర్.** నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన కుక్కల కరుణ నాగరాజు సర్పంచ్ గా మరియు ఉప సర్పంచ్ గా బొమ్మకంటి బాలనాగయ్య మొన్న జరిగిన ఎలక్షన్ లో ఎన్నిక కావడంతో గ్రామంలోని కాంగ్రెస్ కుటుంబ సభ్యులతోపాటు పార్టీ నాయకులు అభిమానులు కలిసి స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ కలిసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ యాతవాకిళ్ళ గ్రామ ప్రజలు కుక్కల కరుణ నాగరాజును మరియు బొమ్మ కంటి బాల నాగయ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు గాను గ్రామానికి అన్ని విధాల గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ముందుగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మీకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ ఒకరికి గాయాలు




**శంకరపట్నం డిసెంబర్/21**రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి గాయాలు. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన మూల ఆంజనేయులు 60.తన వ్యక్తిగత అవసరాల రిత్యా కరీంపేట నుండి కేశవపట్నం వస్తుండగా మార్గమధ్యలో కేశవపట్నం ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర ఎదురుగా వస్తున్నటువంటి గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ఆంజనేయులు తలకు మరియు కాలుకు బలమైన గాయం తగిలింది.అక్కడ ఉన్న స్థానికులు108 ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలెట్ కాజా ఖలీల్ ఉల్లా సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ తరలించడం జరిగింది.గుర్తుతెలియని వాహనం వివరాలు తెలియాల్సి ఉంది.

## ఓ అల్లం ముక్క వేసి ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే ఎన్నో ప్రయోజనాలు

సొరకాయ రసంలో కేలరీలు తక్కువగా ఉంటాయి, కొవ్వు శాతం అస్సలు ఉండదు. అందుకే బరువు తగ్గాలనుకునేవారు లేదా ఆరోగ్యకరమైన బరువును నిర్వహించుకోవాలనుకునే వారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. దీనిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. సొరకాయ రసం %బరువు/బరువు% నియంత్రణలోనూ ప్రయోజనకరంగా పరిగణిస్తారు. ఇందులో ఫైబర్, నీటి శాతం ఎక్కువ ఉండటం, గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల బరువు నియంత్రణ, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి, శరీరంలో మంటను తగ్గించడానికి దోహదపడుతుంది దీన్ని తరచుగా అల్లం, పుదీనా (లేదా) తులసి గింజలతో కలిపి తీసుకుంటారు. చేదుగా లేని తాజా సొరకాయ రసం మాత్రమే వాడాలి. సొరకాయ రసం శరీరంలో జీవక్రియ (మెటబాలిజం) రేటును పెంచే లక్షణాలను కలిగి ఉంటుంది. ఆరోగ్యకరమైన జీవక్రియతో, శరీరం ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది, ఇది బరువు నిర్వహణకు కీలకంగా పనిచేస్తుంది.ఫైబర్‌తో సమృద్ధిగా ఉండే సొరకాయ రసం ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. ఇది ఆకలిని నియంత్రించి, అనారోగ్యకరమైన చిరుతిళ్ళను తినకుండా నిరోధిస్తుంది. అంతేకాకుండా, జీర్ణవ్యవస్థకు ఫైబర్ చాలా మంచిది. ఆహారంలో సొరకాయ రసాన్ని చేర్చుకోవడం వల్ల మూత్రం, వ్యర్థాల ద్వారా శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో సొరకాయ రసం తాగడం వల్ల పెద్దగా దుష్ప్రభావాలు ఉండవని నిపుణులు చెబుతున్నారు.సొరకాయ జ్యూస్ తయారీకి కావాల్సిన పదార్థాలు: అర సొరకాయ (తొక్క తీసి, ముక్కలుగా కోసినవి). గుప్పెడు కొత్తిమీర ఆకులు లేదా పుదీన. ఒక ఉసిరికాయ, అర నిమ్మకాయ, చిన్న అల్లం ముక్క, సరిపడా నీరు.తయారుచేసే విధానం: సొరకాయ ముక్కలు, కొత్తిమీర లేదా పుదీనా, ఉసిరికాయ, అల్లం, నీటిని బ్లెండర్‌లో వేసి మెత్తగా అయ్యే వరకు కలపండి. అవసరమైతే వడకట్టి, నిమ్మరసం పిండి వెంటనే సేవించండి.చేదు రుచి ఉంటే ఆ రసం పాడైనట్టు. దానిని అస్సలు తాగకూడదు. రసం తయారుచేయడానికి ముందు దాని నాణ్యతను, పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయకూడదు. పాడైపోయిన లేదా చేదుగా ఉన్న సొరకాయ రసం తాగితే, అది తీవ్రమైన జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. వాంతులు, కడుపు నొప్పి, అతిసారం, అలాగే అంతర్గత రక్తస్రావం వంటివి కూడా సంభవించవచ్చు. అందుకే కిడ్నీ సమస్యలు ఉన్నవారు లేదా సొరకాయ అలర్జీ ఉన్నవారు దీనిని తీసుకోకూడదు.సొరకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

# పరిగి బహార్ పేట్ డీసీఎం బీభత్సం

**- అదుపు తప్పి బైకు ఆటోలపై పడ్డ డీసీఎం**

**- తప్పిన పెను ప్రమాదం**





**డిసెంబర్ 22 వికారాబాద్ :** పట్టపగలు ఓ డీసీఎం బీభత్సం సృష్టించింది. కరెంటు స్తంభాన్ని ఢీకొని ఫుట్ పాత్ పై పార్కు చేసిన ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోపై పడిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్క్రాప్ వస్తువులు కలిగివున్న డీసిఎం ఓవర్ లోడ్ తో ఆదివారం ఉదయం పది గంటల సమయంలో పరిగి బస్టాండ్ వైపు వెళ్తుండగా డ్రైవర్ అజాగ్రత్త వల్ల అదుపుతప్పి రోడ్డు పక్కలో ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొని పక్కనే ఫుట్ పాత్ పై పార్కు చేసి ఉంచిన నాలుగు ద్విచక్ర వాహనాలు ఓ ఆటోపై బోల్తా పడడంతో ఆటో తో పాటు ద్విచక్ర వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి ఆ పక్కన ఉన్న షాపుల ముందు చెల్లాచెదురుగా పడ్డ స్క్రాప్ సామాన్లు, ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఓ చిన్నారి అక్కడే ఉన్నట్టు సిసి ఫుటేజ్ లో రికార్డు అయింది. అప్రమత్తమైన స్థానికులు చిన్నారిపై పడ్డ వస్తువులను తొలగించి చిన్నారి ప్రాణాలను కాపాడినట్టు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదానికి కారకుడైన డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్టు సమాచారం అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని ఘటనకు సంబంధించి స్థానికులను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ప్రధాన చౌరస్తాలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడినట్టు వాహనాదారులు తెలిపారు.

# టీటీఎస్‌సీఐఏ 5వ సర్వసభ్య సమావేశం ఘనంగా విజయవంతం






**హైదరాబాద్, డిసెంబర్ 21:**తెలంగాణ టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ మరియు కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ (టీటీఎస్‌సీఐఏ) 5వ సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం పూర్తి విజయవంతమైంది.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టి టి ఎస్ ఐ ఏ ఛైర్మన్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ వెంకట్ రావు బల్మూరి మాట్లాడుతూ,టైప్‌రైటింగ్ నైపుణ్యం నేర్చుకోవడం వల్ల కంప్యూటర్‌పై నిపుణత,వేగవంతమైన పనితీరు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం టైపిస్ట్, స్టెనో ఉద్యోగాలను రద్దు చేసిన నేపథ్యంలో వాటిని పునరుద్ధరించేందుకు తాను నూటికి నూరు శాతం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రియతమ ముఖ్యమంత్రి అభిమతంతో యువ నాయకులకు పూర్తి స్వేఛ్ఛ లభించిందని, ఏ సమస్య వచ్చినా పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఏ సమస్య ఎదురైనా ఖంగారు పడవద్దని,తాను పూర్తిగా అండగా నిలుస్తానని సభ్యులకు భరోసా ఇచ్చారు.సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి, కొత్త సభ్యులను ఎన్నికల అధికారి శ్రీ సత్యనారాయణ ప్రకటించారు. జికె .సాగర్ రెడ్డి ని అధ్యక్షులగాను, శ్రీ ముహమ్మద్ మసూద్ అలి ని ప్రధాన కార్యదర్శి గాను మరియు శ్రీ పూర? చందర్ రాజు ని కోశాధికారి గాను మరియు కూకట్పల్లి మండలం లోని ఆస్బెస్టాస్ కాలనీ లో ఉన్న లక్ష్మి టైపు ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ బోనం వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గాను మరియు మిగతా సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.ప్రతి మీటింగ్ లోను కొనసాగుతున్న సంప్రదాయం మేరకు గత 5 సంవత్సరాలుగా స్టేట్ టాపర్స్‌గా నిలిచిన టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ విద్యార్థులను సత్కరించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ముహమ్మద్ మసూద్ అలి వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు జామిన్ అలి, మాలన్ బీ జ్ఞాపకార్థం నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. అలాగే ఆ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకొచ్చిన గురువులను శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశం అసోసియేషన్ సభ్యుల్లో ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ నైపుణ్యాల పరిరక్షణకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# మహిళా సర్పంచ్‌లున్న గ్రామాల్లో ఇంకా పతి సంస్కృతి కొనసాగుతుందా?

**భార్య సర్పంచ్ అయితే.. భర్తల పెత్తనం దేనికి?**

**ఈసారి నుంచైనా పతి పంథా మారుతుందా?**

**అధికారం మహిళా నేతల చేతుల్లోనే ఉంటుందా?**

**మళ్లీ.. ఊళ్లలో పరోక్షంగా భర్తలే అన్నీ తామై వ్యవహరిస్తారా?**

**సర్పంచ్ ప్రమాణస్వీకారాలకు కౌంట్‌డౌన్ మొదలవడంతో గ్రామాల్లో కొత్త చర్చ**



**పెద్ద శంకరంపేట.**

గ్రామ పంచాయతీల్లో మహిళా రిజర్వేషన్ల వల్ల మహిళలు సర్పంచ్‌లుగా గెలుస్తున్నా, క్షేత్రస్థాయిలో వారి భర్తల ఆధిపత్యం కొనసాగడం ఓ సామాజిక సవాల్‌గా మారింది. ఇకనైనా ఈ పరిస్థితి మారుతుందా? లేదా?ప్రభుత్వాలు ఇప్పుడు సర్పంచ్ పతి సంస్కృతిపై సీరియస్‌గా ఉన్నాయి. అధికారిక సమావేశాలకు వారికి బదులుగా భర్తలు హాజరైతే.. వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే.. ఎంతమంది భర్తలు ఈ నిబంధనలను పాటిస్తారనేదే పెద్ద ప్రశ్న. చెక్ పవర్ మహిళా సర్పంచ్‌లకే ఉంటుంది. సంతకం పెట్టే అధికారం వారిదే కాబట్టి, పరిపాలనపై నియంత్రణ వారిదే ఉంటుందా? అనే చర్చ జరుగుతోంది. ఎందుకంటే.. మహిళలు సర్పంచ్‌లుగా గెలిచిన గ్రామాల్లో.. వారి భర్తలే తామే అన్నీ ముందుండి నడిపించాలని చూస్తుంటారు. ఎన్నికల ఖర్చు అంతా భర్తలే భరించడం వల్ల, గెలిచిన తర్వాత అధికారం తమదే అన్న ధీమా వారిలో ఉంటోంది. కానీ.. అధికారికంగా, ప్రజలు ఎన్నుకున్నది మహిళలనే. కాబట్టి.. అధికారం కూడా వారి దగ్గరే ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది.పోలీస్ స్టేషన్లు, మండల ఆఫీసుల చుట్టూ తిరగడం మహిళలకు ఇబ్బందిగా ఉంటుందనే నెపంతో భర్తలు ఆ బాధ్యతలను తీసుకుంటున్నారు. దీనివల్ల తెలియకుండానే పవర్ భర్తల చేతుల్లోకి వెళ్తోంది. కానీ.. ఈ కార్యకలాపాల్లో వారిని కూడా భాగస్వామ్యం చేయాలనే వాదనలు వినిపిస్తున్నాయ్. ప్రజలు కూడా సర్పంచ్‌ను కాకుండా ఆమె భర్తను సంప్రదిస్తే.. ఈ పతి సంస్కృతి ఇలాగే కొనసాగుతుంది. అందువల్ల పరిస్థితుల్లో మార్పు రావాలి. భర్తలు సహాయకులుగా ఉండి, నిర్ణయాధికారం మహిళలకే వదిలేసినప్పుడే.. అసలైన మహిళా సాధికారత సాధ్యమవుతుంది.

## శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఘన సన్మానం

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి**




**అదిలాబాద్ జిల్లా ప్రతినిధి**నిర్మల్ జిల్లా సోన్ మండలం లోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులకు స్థానిక సాకెర గ్రామ శివారు శ్రీక ృష? ఫంక్షన్ హాల్ లో కడ్తల్, గంజల్,సాకెర మరియు సోన్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో గెలుపొందిన నూతనంగా కడ్తాల్ సర్పంచ్ గుర్రం రాము,సోన్ సర్పంచ్ వనజ క ృష? ప్రసాద్ రెడ్డి,గంజల్ సర్పంచ్ వెంకట రమణ,కడ్తల్ ఉపసర్పంచ్ సాయికుమార్, సాకెర ఉపసర్పంచ్ శివరామ్,గంజల్ ఉపసర్పంచ్ మహేందర్, మరియు గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు కడ్తల్ మాజీ సర్పంచ్ పోశెట్టి, మరియు సోఫీనగర్ యువ నాయకులుబొడ్డునాగేష్ ,సయ్యద్ ముజాహిద్దీన్ ఆధ్వర్యంలో శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి , ట్రెస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,కాకతీయ కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ మొయినుద్దీన్ హాజరయ్యారు. ఈ సన్మాన కార్యక్రమంలో కడ్తల్ మాజీ సర్పంచ్ గణేష్ గౌడ్,కడ్తల్ నాయకులు తలకొక్కుల సత్యనారాయణ,కందుల నడిపి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**మందమర్రి,డిసెంబర్ 21,** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక మదర్ తెరిసా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి నిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మదర్ తెరిసా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యై, మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమేష్ రాథోడ్, కరస్పాండెంట్ భువనేశ్వరి, మాధవన్ ఉన్నారు.

## 22 న జైపూర్ మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**జైపూర్,డిసెంబర్ 21** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం, జైపూర్ సబ్- స్టేషన్ పరిధిలోగల గ్రామాల విద్యుత్ వినియోగదారులందరికి తేలియజేయునది ఏమనగా తేది: 22.12.2025 సోమవారం రోజున జైపూర్ సబ్- స్టేషన్లో నూతన పవర్ ట్రాన్స్ ఫార్మర్ బిగించుటకు నిర?యించడమైనది. కావున జైపూర్ సబ్ స్టేషన్ పరిధిలోగల మిట్టపల్లి, కన్నూర్, ముదిగుంట, రసూల్ పల్లి, దుబ్బపల్లి, వెంకటరావుపల్లి, జైపూర్, పెగడపల్లి, గంగిపల్లి, ఎల్కంటి గ్రామాలకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు తరచు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున వినియోగదారులకు సహకరించగలరని మనవి. జి. మనోహర్. ఎఇ/జైపూర్

## వర్తక వ్యాపారుల సంఘంలో మూడోసారి విజయం సాధించిన తమ్మిశెట్టి విజయకుమార్



**మందమర్రి,డిసెంబర్ 21:**మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల ఎన్నికలలో మూడోసారి ఘన విజయం సాధించిన తమిశెట్టి విజయ్ కుమార్. నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన వ్యాపారులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ అభివ ృద్ధే ధ్యేయంగా, మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్న నేను, మార్కెట్ అభివ ృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వ్యాపారస్తులకు ఉన్న, మందమర్రి మార్కెట్లో ఉన్న ఎన్నో సమస్యలను తొలగించడం జరిగింది. ఇకమీదట కూడా వ్యాపారస్తులకు ఉన్న సమస్యలకు నా వంతు క ృషి ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ముఖ్యంగా మార్కెట్లో ఉన్న టాయిలెట్ల సమస్యను వెంటనే మంత్రి గడ్డం వివేక్ , మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి త్వరలోనే పూర్తి చేపిస్తానని తెలిపారు.

అంతేకాకుండా మార్కెట్ వ్యాపారస్తులందరికీ త్వరలోనే ఇన్సూరెన్స్ చేపిచ్చే కార్యక్రమాన్ని కూడా చేస్తానని అన్నారు. గవర్నమెంట్ ద్వారా వ్యాపారస్తులకు వర్తించే ప్రతి ఒక్క స్కీంను త్వరగా అందేలా క ృషి చేస్తానని అన్నారు. , చిరు వ్యాపారస్తుల కోసం బ్యాంకు నుండి వచ్చే లోన్లు ,రుణాలు కూడా మార్కెట్ కమిటీ ద్వారా అవసరమున్నవారికి వచ్చే విధంగా సహాయ సహకారాలు అందేలాగా చూస్తామని, ఇకమీదట ఎలాంటి సమస్యలు ఉన్న మా ద ృష్టికి తీసుకురావాలని, మందమర్రి మార్కెట్ సంక్షేమ కోసం సూచనలు సలహాలు మీ వంతుగా ఇవ్వగలరని ఆశిస్తున్నాను అన్నారు. మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమం కోసం పాటుపడతానని, నా గెలుపు కోసం నా వెంట నడిచిన ప్రతి ఒక్క వ్యాపారవేత్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద తిరుమలరెడ్డి, గుడ్ల శ్రీనివాస్, గంప ఆంజనేయులు, గడ్డం అనిల్, కృష ,రాము, శివరామకృష, పవన్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## దళిత కాలనీపై పట్టింపేది

**బతుకమ్మ కాలనీ పై అధికారుల వివక్షత!**
**రోడ్లపైనే పేరుకుపోయిన చెత్తాచెదారం దుర్గంధం!**
**అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలి!**
**ఆందోళన కార్యక్రమాలు చేస్తాం!**
**డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిమాండ్!**



**హసన్ పర్తి, డిసెంబర్ 21:** హనుమకొండ జిల్లా, హసన్ పర్తి మండలం,దేవన్నపేట గ్రామం లో దళిత కాలనీ అయిన బతుకమ్మ కాలనీ-2 పై అధికారులు ప్రజాప్రతినిధులు వివక్షత చూపుతున్నారని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ మండిపడ్డారు. ఆదివారం డిబీఎఫ్ ఆధ్వర్యంలో ఆయనతో పాటు నాయకులు దళిత కాలనీని సందర్శించి అధికారులు, ప్రజా ప్రతినిధుల అలసత్వం మూలంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, దుర్గంధాన్ని, పిచ్చి మొక్కలను,ముండ్ల చెట్లను,ఇతర సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా చుంచు నరేష్ మాట్లాడుతూ దేవన్నపేట గ్రామంలోని దళిత కాలనీ అయిన బతుకమ్మ కాలనీ 2 పై అధికారులు ప్రజాప్రతినిధులు వివక్షత ప్రదర్శిస్తూ, చిన్నచూపు చూస్తున్నారని, ఫలితంగా రోడ్లపై చెత్త చెదారం దుర్గంధంతోపాటు అనేక సమస్యలు తాండవిస్తున్నాయని, ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు చాలాసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. దళితుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా? దళితుల ప్రాణాలంటే లెక్క లేదా? ఇదేనా ప్రజా పాలన అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ద ృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని,లేనిపక్షంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆందోళన,నిరసన కార్యక్రమాలు చేపడతామని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా నాయకులు రాజు, రాజశేఖర్,కాలనీ వాసులు ఐలయ్య, చేరాలు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కూల్చివేసిన కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి...

**-- అభివృద్ధి పేరుతో రౌడీయిజం...**
**-- రామగుండంలో చేతకాని పాలనపై మండిపాటు...**
**-- కూల్చివేతల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులు కావాలి...**
**-- బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్...**





**రామగుండం** పట్టణంలో అభివ ృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఈ దౌర్జన్య పాలనకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులను బెదిరింపులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. రామగుండంలో కూల్చివేతల సందర్భంగా బాధితులను భయపెట్టి, ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సంధ్యారాణి పేర్కొన్నారు. అసలు ఎవరి ఆదేశాలతో బాధితులకు ఫోన్లో మాట్లాడించారో, ఆ ఫోన్లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరో, కూల్చివేయమని చెప్పిన నాయకుడికి ఎవరు అధికారం ఇచ్చారో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆమె సవాల్ విసిరారు. అధికార దుర్వినియోగంతో ప్రజల ఆస్తులను నాశనం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. రామగుండంలో చేతకాని పాలన కొనసాగుతోందని, కూల్చివేతల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని సంధ్యారాణి మండిపడ్డారు. నిబంధనలు, చట్టాలు పక్కనపెట్టి రాజకీయ అహంకారంతో కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. బాధితులకు ముందస్తు నోటీసులు,ప్రత్యామ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని అన్నారు. అక్రమంగా కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరపున పూర్తిస్థాయి అండగా నిలుస్తామని, న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బిజెపి పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న కూల్చివేతల పరిణామాలను ప్రజలు గమనించాలని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతం కావాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. అక్రమ విధానాలను అడ్డుకుని చట్టబద్ధ పాలనను నిలబెట్టేందుకు ప్రజలు ఒక్కటై నిలవాలని ఆమె కోరారు. ప్రజల ఆస్తులు, జీవనాధారాలను కాపాడే వరకూ బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో గ్రంథాలయాలు

**బాల చెలిమి ఫౌండేషన్ ద్వారా పిల్లలకు ప్రోత్సాహం**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి**గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో గ్రంథాలయాలను బాల చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తూ పిల్లలకు సాహిత్యంతో పాటు పఠనాభ్యాసాన్ని ప్రోత్సహిస్తున్నారని జైపూర్ మండల విద్యాధికారి బి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 20 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటును చేపట్టారన్నారు. మంచిర్యాల జిల్లా నుండి ఇందారం ప్రభుత్వం పాఠశాలను ఎంపిక చేసి పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందించారని తెలిపారు. హైదరాబాదులోని హిమాయత్ నగర్ లోని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన గ్రంథాలయ ప్రారంభోత్సవాలలో భాగంగా స్థానిక పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు గోపగాని రవీందర్ పుస్తకాలను స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సెక్రటరీ డాక్టర్ రావి శారద, బాల చెలిమి సంపాదకులు డాక్టర్ మణికొండ వేద కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేషన్ ప్రొఫెసర్ ఎస్ రఘు, చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, కన్వీనర్ గారిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం







**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్21, :**ఆదివారం రోజున జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 17724 కేసుల ను పరిష్కరించడం జరిగిందని అందుకు గాను రూ17982998/- లను నష్ట పరిహారంగా ఇప్పించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ తెలిపారు. కేసుల వివరాలు మోటార్ వాహన ప్రమాద కేసులు 03, సివిల్ తగాదాలు 16, క్రిమినల్ కేసులు 398, ఎక్సైజ్ కేసులు 33, చెక్ బౌన్స్ కేసులు 11, కుటుంబ తగాదాలు 01, గృహహింస 06, భూ సేకరణ కేసులు 02,బ్యాంకు కేసులు 09, డ్రంక్ అండ్ డ్రైవ్ 1725, ట్రాఫిక్ చలాన్ కేసులు 15508, ఈ పెట్టీ కేసులు12, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ అదనపు ఎస్పీ డి చంద్రయ్య సీనియర్ సివిల్ జడ్జి సిరిసిల్ల - కమ్ - ఎఫ్ ఏ సి కార్యదర్శి డి ఎల్ ఎస్ ఏ పి లక్ష్మణాచారి సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఇతర న్యాయవాదులు పోలీసులు, బ్యాంకు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# యువతి నిరాకరణతో.. యువకుడు ఆత్మహత్య



**ధర్మపురి, డిసెంబర్ 21, :** ధర్మపురి మండలం రామయ్య పల్లి గ్రామంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుం ది. ప్రేమించిన యువతి పెళ్లికి నిరాకరించిందన్న మనస్తాపం తో యువకుడు ఆత్మ హత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన కల్ల నవీన్ (24) రెండేళ్ల పాటు ఉద్యోగ నిమిత్తం దుబాయ్‌లో పనిచేసి ఇటీవల స్వదేశానికి వచ్చాడు. హైదరాబాదులో పని చేస్తూ పది రోజుల క్రితం ఇంటికి వచ్చి ఉంటు న్నట్లు పోలీసులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన యువతితో నవీన్ ప్రేమ వ్యవహారం కొనసాగించాడని, ఆమె పెళ్లికి అంగీకరించక పోవడంతో కొంతకాలంగా తీవ్రంగా బాధపడుతు న్నాడని కుటుంబ సభ్యులు చెబుతు న్నారు.ఈ నెల 20వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో నవీన్ ఇంటి దూలా నికి చీరతో ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘట నా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుప త్రికి తరలించారు.మృతుడి తల్లి కరుణ ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టినట్లు ఎస్సై జి.మహేష్ తెలిపారు.

# నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న పాలకవర్గాలకు హార్దిక శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ నవీన్.**



**యాదాద్రి భువనగిరి, డిసెంబర్, 21 :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని 16 గ్రామాలలో ప్రమాణస్వీకారం చేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులందరికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుగ్గ నవీన్ హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బుగ్గ నవీన్ మాట్లాడుతూ ఈరోజు ప్రమాణస్వీకారం చేయుచున్న పాలకవర్గాలు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం సమన్వయం చేసుకుంటూ, గ్రామంలోని సమస్యలపై అధ్యయనం చేస్తూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆదివారం విలేఖరుల అన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ, త్రాగునీరు, వీధి దీపాలు, మెరుగైన రోడ్లు వంటి వివిధ ప్రజల అవసరాల పనుల నిర్వహణ మెరుగు గా ఉండేలా చర్యలు తీసుకోవాలనప్రభుత్వంనుండి వచ్చే నిధులు సక్రమంగా ఖర్చు అయ్యేలా చూడాలని కోరారు.

# ధర్మపురిలో ఎక్సైజ్ వాహనాల వేలం



**ధర్మపురి డిసెంబర్ 21 :**ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్ జగిత్యాల ఆదేశాల మేరకు వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు డిసెంబర్ 23 న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించ నున్నట్లు ధర్మపురి ఎక్సైజ్ ఇంచార్జి సీఐ ఎం.ఏ.జమీల్ తెలిపారు.వేలంలో పాల్గొనదలచిన వారు వాహనం అంచనా విలువలో 50 శాతం రుసుము చెల్లించి పాల్గొ నాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం ధర్మపురి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# జిల్లా నిర్మత మండలి అధ్యక్షులుగా కొమ్మ కుమార్ యాదవ్ నియామకం



**(గోదావరిఖని) డిసెంబర్ 21:**తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫర్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా శాఖ అధ్యక్షులుగా కొమ్మ కుమార్ యాదవ్ గారిని గోదావరిఖనిలో జరిగిన సమావేశం లో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రొడ్యూసర్ ల అందరినీ ఒక్కతాటి పైకి తీసుకువచ్చి కళాకారులలో ఐక్యతను స్ఫూర్తింపజేసి సమాజ హితం కోసం పలు సందేశాత్మకమైన సినిమాలు నిర్మిస్తామని తద్వారా జిల్లాలో ఉన్న కళాకారులందరికీ సినిమాలలో అవకాశాల్ని కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మిడి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు కలర్ సత్తన్న, ప్రధాన కార్యదర్శి కానవేని శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనపర్తి శ్రీనివాస్,ట్రెజరర్ కాంతాల చిరంజీవి రెడ్డి, కుమారస్వామి,గోవర్ధన్,వేముల అశోక్,చెలిమిల అంజన్న, గొట్టే మహేష్, మేకల శ్రీకాంత్, సంపత్ ఊదరి, బడికెల గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం పేరుమార్పుపై మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 :**కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చాలని తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తు ఎఐసిసి, టీపీసీసీ ఆదేశాల మేరకు మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి భూపతి రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే మహాత్మా గాంధీ ఆశయంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకుచితత్వానికి నిదర్శనం. పేరుమార్పుపై కాకుండా కూలీలకు కనీస వేతనాలు పెంచడం, పని దినాలను 100 నుంచి 200కు పెంచడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి అని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ గారి పేరును పథకం నుంచి తొలగించడం దేశ చరిత్రను మార్చే ప్రయత్నంగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని, ఇటువంటి నిర్ణయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మీ, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మా రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, సిద్ధనోల్ల సంజీవ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కవలి గణేష్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, పేరిక శివ, గణేష్, ఎండి జకీర్, ఎండి లయక్, సంతోష్ ముదిరాజ్, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆకుల హరి కిరణ్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు,ఐ ఎన్ టి యు సి నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు మోసమే....

**తాలు-తప్ప పేరుతో కటింగ్‌లే బీఆర్ఎస్ సంస్కృతి**

**అవినీతిపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు**

**- మంత్రిని ఏకవచనంతో సంబోధిస్తే సహించం**



**ధర్మపురి, డిసెంబర్ 21, :** ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఆదివారం మంత్రి క్యాంపు కార్యాల యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా దినేష్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల ను మోసం చేయడమే లక్ష్యంగా నీచ సంస్కృతి కొనసాగిందని ఆరోపించారు. అయితే రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులకు అండగా నిలబడి, వారి హక్కుల ను కాపాడుతూ పారదర్శకంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.తప్ప, తాలు పేరుతో ఎలాంటి కటింగ్‌లు లేకుండా పూర్తిస్థాయి పారదర్శక తతో కొనుగోళ్లు చేపట్టామని తెలిపారు. రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు.జైనా సొసైటీలో నవంబర్ నెలలోనే విచారణ జరిగిందని గుర్తు చేసిన దినేష్.ఆ విషయం తెలిసినప్పటికీ ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టడం వెనుక అసలు ఆంతర్యం ఏమిటని ప్రశ్నిం చారు.అవినీతి, పారదర్శకతపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.పార్టీ ఫిరాయిం పుల అంశంపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడడం విడ్డూరమని అన్నా రు.తమ ఉనికి కోసమే ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నా రని విమర్శించారు.అలాగే మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను ఏకవచనంతో సంబోధిస్తే సహించేది లేదని స్పష్టం గా హెచ్చరించారు.ప్రజాస్వామ్యం లో హుందాతనం,గౌరవం పాటిం చాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందు కు సాగుతుందని, ఎలాంటి తప్పుడు ప్రచారాలకు ప్రజలు మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేముల రాజేష్,చిలుముల.లక్ష్మణ్,అప్పం. తిరుపతి, రాందేని. మొగిలి, సొల్ల.నరేష్, ఆకుబత్తిని. తిరుపతి, గుడ్ల.రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**- లోక్ అదాలత్ లో కేసుల సత్వర న్యాయం**

**- జిల్లా జడ్జి శివకుమార్**




**కరీంనగర్, డిసెంబర్ 21,** రాజీ మార్గమే రాజ మార్గమని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివ కుమార్ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశానుసారం లోక్ అదాలత్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణ లో ఆదివారం జిల్లా న్యాయ సేవాధి కార భవనం లో జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లా కోర్టు లలో 39 వేలకు పైన కేసులు పెండింగ్లో ఉన్నాయని, ఈ లోక్ అదాలత్ లో 3532 కేసులు రాజీ చేసుకొనే క్రిమినల్, సివిల్ కేసులను గుర్తించమని, ఇరుపార్టీల వారు రాజీ అయి వారిపై కేసులు తొలగించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్లలో కేసులు పరిష్కరించుకుంటే వాటికి అప్పీలు ఉండదన్నా రు. ఎ సీ పీ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ మా ఫ్యామిలీ 27 ఏండ్లు కోర్టు ల చుట్టూ తిరిగినమని, అందుకే అనుభవం తో చెపుతున్నాను రాజీ మార్గం ద్వారా కేసుల సత్వర న్యాయం జరుగుతుందని, క్రిమినల్ కేసుల పరిష్కారానికి తమ పోలీసు సిబ్బంది పూర్తి సహకారం అం దించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు మాట్లాడు తూ రాజీ పడే కేసులలో న్యాయవాదులు, న్యాయమూర్తుల చొరవని కొనియాడారు.లోక్ అదాలత్లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, రాజీ మార్గం ద్వారా సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్లో ఏకైక మార్గమని తెలిపారు. జి ల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రాణి మాట్లాడు తూ లోక్ అదాలత్లలో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుకునేందుకు అందరి సహకారం లభిస్తుందని తెలిపారు. రోడ్ ప్రమాద కేసులో సుమలత కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ కంపెనీ నుండి 78 లక్షల రూపాయలు చెక్ ను బాధితురాలి కి జిల్లా జడ్జి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదన పు జిల్లా న్యాయమూర్తులు, మేజిస్ట్రేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్, బ్యాంక్, ఆర్టీసీ ప్రతినిధులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# దుర్గం నగేష్ సామాజిక సేవ జర్నలిస్టులకు స్ఫూర్తి

**-దుర్గం నగేష్ దంపతులకు ఆత్మీయ సన్మానం**

**-తెలంగాణ ఎస్సీ-ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



**(గోదావరిఖని) డిసెంబర్ 21 :**ఒక జర్నలిస్టు గా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన డా. దుర్గం నగేష్ నేటి జర్నలిస్టులకు ఆదర్శమని తెలంగాణ ఎస్సీ-ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ అన్నారు. సామాజిక స్పృహ కలిగిన వారంతా ఆయన సేవలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్‌ను ఇటీవల డా. దుర్గం నగేష్ అందుకున్న నేపథ్యంలో, ఆదివారం ఎన్టీపీసీలోని ఆయన నివాసంలో తెలంగాణ ఎస్సీ%-%ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో డా. దుర్గం నగేష్, ఆయన సతీమణి దుర్గం ప్రమీలలకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ%'%' డా. దుర్గం నగేష్ ఒక దినపత్రికలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేస్తూ ప్రజా సమస్యలపై వార్త కథనాలు రాసి పరిష్కారానికి కృషి చేశారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ, సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి రంగాల్లో పేదలకు సేవలందిస్తూ సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు.డా. దుర్గం నగేష్ సతీమణి దుర్గం ప్రమీల ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ భర్తకు అండగా నిలిచి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఇటువంటి దంపతులను జర్నలిస్టులు స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బందెల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక్ దళ్ నాయకులు శివకుమార్, లవన్ కుమార్, వెంకట నరసయ్య,నిఖిల్ సాయి, హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**(గోదావరిఖని) డిసెంబర్ 21 :**భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ వారి సౌజన్యంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డును రామగుండం ప్రాంత నాయకులు గడ్డం నారాయణ, కడమండ శ్రీహరి ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో (తేదీ: 12-12-2025) స్వీకరించారు. ఈ అవార్డు తమకు లభించడం ఎంతో గర్వకారణమని అవార్డు గ్రహీతలు తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను రామగుండంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని టీం, జన విజ్ఞాన పరిషత్, మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలం మధు మల్లేశం అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మాల జాతి హక్కుల పరిరక్షణ కోసం సమైక్యంగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ మద్రి ఐలయ్య, జన విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జూపాక పోశం, టీం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్, వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, మాల సంఘం సమన్వయకర్త నంది నరేష్ పాల్గొన్నారు.అలాగే కార్మిక నాయకులు దేవ వెంకటేశం, మాదాసి రామ్మూర్తి, మాల సంఘం ఉపాధ్యక్షులు పిట్టల వెంకటి, నంది నాగేశ్వరరావు, దాసరి రామస్వామి, నూకల మొండి, ఎరుకల లింగమూర్తి, బుర్రి శ్యామ్, లక్ష్మణ్, భీమవరపు కోటేశ్వరరావు, కత్తెర మల్లా రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, రౌతు రమేష్, అందుగుల లింగయ్య, దాసరి కిష్టయ్య, దాసరి రమేష్, జక్కుల నారాయణ, బడికల కృష్ణ, దేవి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, మాల సంఘం సీనియర్ నాయకులు ఈ సన్మాన కార్యక్రమంలో హాజరయ్యారు.

# మూడో టెస్టులో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా జయభేరి



సొంతగడ్డపై అటు బ్యాటింగ్.. ఇటు బౌలింగ్‌లో అదరగొడుతోన్న ఆస్ట్రేలియా యాషెస్ సిరీస్‌ను కైవసం చేసుకుంది(2025). అడిలైడ్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది ఆసీస్. ఫలితంగా.. 5 మ్యాచ్‌ల సిరీస్‌లో మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే 3-0 ఆధిక్యంతో పాటు సిరీస్‌నూ కైవసం చేసుకుంది2025). అలెక్స్ కేరీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డ్ లభించింది.కష్ట సాధ్యమైన 435 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్(. తమ రెండో ఇన్నింగ్స్‌లో 352 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లీష్ బ్యాటర్లలో జాక్ క్రాలీ (85), జేమీ స్మిత్(60), విల్‌జాక్స్ (47) మాత్రమే రాణించారు. మిగతా బ్యాట్స్‌మన్ విఫలమవడంతో 82 పరుగులతో పరాజయం తప్పలేదు. ఆసీస్ బౌలర్లలో కెప్టెన్ పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్ చెరో 3 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. బోలండ్ ఒక వికెట్ చేజిక్కించుకున్నాడు. అంతకముందు.. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 349 పరుగులకు ఆలౌటైంది. ట్రావిస్ హెడ్(170) భారీ సెంచరీతో రాణించగా.. అలెక్స్ కేరీ(72) అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ అంతా చెప్పుకోదగ్గ స్థాయిలో పరుగులు సాధించకపోవడంతో ఆశించిన దానికంటే తక్కువ స్కోరు చేయగలిగింది. ఇంగ్లంగ్ బౌలర్లలో జోష్ టంగ్ 4 వికెట్లతో చెలరేగగా.. బ్రైడన్ కార్స్ 3 వికెట్లతో అలరించాడు. కెప్టెన్ స్టోక్స్, అర్చర్, విల్‌జాక్స్ తలో వికెట్ తీశారు.ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్.. తొలి ఇన్నింగ్స్‌లో అలెక్స్ కేరీ(106) సెంచరీ సాధించడంతో 371 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా (82), మిచెల్ స్టార్క్ (54) హాఫ్ సెంచరీలు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగులకే ఆలౌటైంది. ఆ టీమ్‌లో సారథి స్టోక్స్(83), పదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన అర్చర్ (51) హాఫ్ సెంచరీల సాయంతో పర్వాలేదనిపించే స్కోరు చేయగలిగింది.

# ఇప్పుడు గిల్ నెక్స్ట్ సూర్యకుమార్



2026లో జరిగే టీ20 వరల్డ్ కప్‌నకు ఎంపికైన జట్టులో టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్‌కు ఇదో హెచ్చరికలా మారింది. సుమారు ఏడాది కాలం తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసిన గిల్.. పేలవ ఫామ్‌తో జట్టులో స్థానం కోల్పోయాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు టీ20 మ్యాచుల్లో ఓపెనర్‌గా వచ్చి.. వరుసగా 4, 0, 28 పరుగలు చేసి దారుణంగా విఫలమయ్యాడు. ఫలితంగా టీమ్ మేనేజ్‌మెంట్ అతణ్ని పక్కన పెట్టాల్సి వచ్చింది. కెప్టెన్‌గా ఓకే.. కానీ. .ఇక, ఇటీవల పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న మరో ఆటగాడు సూర్యకుమార్ యాదవ్. అయినప్పటికీ కెప్టెన్‌గా అతడికి మరో అవకాశం కల్పించారు సెలెక్టర్లు. అయితే.. వచ్చే ఏడాది ప్రపంచ కప్ అనంతరం సూర్యను కెప్టెన్సీ నుంచి తప్పించేందుకు బీసీసీఐ( సన్నద్ధ మైనట్టు సమాచారం. సారథిగా జట్టును నడిపించడంలో స్కై సక్సెస్ అయినప్పటికీ.. బ్యాటర్‌గా మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. టీ20 కెప్టెన్‌గా సూర్య బాధ్యతలు చేపట్టాక 35 మ్యాచ్‌ల్లో టీమ్ఇండియా 28 విజయాలు సాధించింది. 5 మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడగా.. రెండింట్లో ఫలితం రాలేదు. ఇక ఆటగాడిగా.. గత 24 ఇన్నింగ్స్‌లలో ఒక్క అర్ధసెంచరీ కూడా సాధించలేకపోయాడు సూర్య. ఈ ఏడాది 19 ఇన్నింగ్స్‌ల్లో 123.2 స్ట్రైక్ రేట్‌తో కేవలం 218 పరుగులు మాత్రమే చేయడం అతడి చెత్త ప్రదర్శనకు నిదర్శనం.సారథ్య బాధ్యతలు సూర్య కుమార్ బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతున్నట్టు బీసీసీఐ భావిస్తోంది. దీంతో అతడి స్థానంలో మరో ఆటగాడికి పగ్గాలు అప్పగించాలని బీసీసీఐ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. వాస్తవానికి కెప్టెన్సీ నుంచి సూర్యను ముందే తొలగించాలని భావించినప్పటికీ.. టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో మెగా టోర్నీ ముందు తమ నిర్ణయాన్ని సెలక్టర్లు వాయిదా వేసుకున్నట్టు సమాచారం. అయితే.. అతను ఫామ్ అందుకోకపోతే భవిష్యత్తులో ఆటగాడిగానూ కొనసాగే అవకాశాలు సన్నగిల్లినట్టే. ఇప్పుడు శుభ్‌మన్ విషయంలో జరిగినదే.. రానున్న కాలంలో స్కై విషయంలోనూ రిపీట్ కావచ్చు.

# ఐపీఎల్ వేలంలో అవమానం మైదానంలో ప్రతీకారం



ఐపీఎల్ 2026 వేలంలో తనను ఎవరూ కొనలేదన్న కోపాన్ని న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డెవాన్ కాన్వే మైదానంలో చూపించాడు. డిసెంబర్ 16న అబుదాబిలో జరిగిన వేలంలో ఏ ఫ్రాంచైజీ కాన్వేను కొనుగోలు చేయకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఆ అవమానాన్ని మనసులో పెట్టుకున్నాడో ఏమో గానీ, వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో టెస్టులో పరుగుల విధ్వంసం సృష్టించాడు. ఒకే మ్యాచ్‌లో ఏకంగా 327 పరుగులు చేసి ప్రపంచ క్రికెట్ దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. ఐపీఎల్ ఆడేది వైట్ బాల్‌తో కావచ్చు, కానీ తను ఏ ఫార్మాట్‌లోనైనా చెలరేగగలనని కాన్వే ఈ ఇన్నింగ్స్‌తో నిరూపించాడు.ఈ మ్యాచ్‌లో కాన్వే బ్యాటింగ్ చూస్తుంటే టెస్ట్ ఆడుతున్నాడా లేక టీ20 ఆడుతున్నాడా అనే అనుమానం కలిగింది. రెండు ఇన్నింగ్స్‌లు కలిపి మొత్తం 42 ఫోర్లు, సిక్సర్లతో విండీస్ బౌలర్లను చితక్కొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో 367 బంతులు ఎదుర్కొన్న కాన్వే, 31 ఫోర్లతో 227 పరుగులు చేసి డబుల్ సెంచరీ పూర్తి చేశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే జోరును కొనసాగిస్తూ 139 బంతుల్లో 3 సిక్సర్లు, 8 ఫోర్ల సహాయంతో సరిగ్గా 100 పరుగులు చేసి సెంచరీ మార్కును అందుకున్నాడు. అంటే ఒకే టెస్టులో డబుల్ సెంచరీ, సెంచరీ సాధించి అరుదైన ఫీట్ నమోదు చేశాడు.ఈ అద్భుత ప్రదర్శనతో డెవాన్ కాన్వే చరిత్ర సృష్టించాడు. ఒకే టెస్టు మ్యాచ్‌లో డబుల్ సెంచరీ, సెంచరీ సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ప్రపంచ టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన 10వ బ్యాటర్‌గా నిలిచాడు. కాన్వే కెరీర్‌లో ఇది 6వ, 7వ సెంచరీలు కావడం విశేషం. అంతేకాకుండా, తొలి ఇన్నింగ్స్‌లో చేసిన 227 పరుగులు అతడి టెస్ట్ కెరీర్‌లోనే అత్యధిక స్కోరు. గతంలో తన అరంగేట్రం మ్యాచ్‌లోనే చేసిన 200 పరుగుల రికార్డును ఇన్నాళ్లకు కాన్వే అధిగమించాడు.ఐపీఎల్ వేలంలో అమ్ముడుపోని ఆటగాళ్లలో కాన్వే పేరు ఉండటం ఒక ఎత్తు అయితే, వేలం ముగిసిన వెంటనే ఇలాంటి విశ్వరూపం చూపించడం మరో ఎత్తు. తనను తీసుకోని జట్లకు తన విలువేంటో ఈ పరుగుల వరదతో అర్థమయ్యేలా చెప్పాడు. కాన్వే ఫామ్ చూస్తుంటే, సీజన్ మధ్యలో ఏదైనా జట్టుకు ఆటగాడు అవసరమైతే కచ్చితంగా అందరి కళ్లు ఇతడిపైనే ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి కాన్వే సృష్టించిన ఈ టెస్ట్ తుఫాను సోషల్ మీడియాలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# సిబిల్ స్కోర్ తక్కువుందా 500 నుంచి 750కి పెరగాలంటే ఇలా చేస్తే చాలు





చాలా మంది ప్రతి నెల తమ ఈఎంఐలు, క్రెడిట్ కార్డ్ బిల్లులు సకాలంలోనే చెల్లిస్తారు. అయినా తమ క్రెడిట్ స్కోరు పెరగడం లేదని.. 500 లేదా 600 దగ్గరే ఆగిపోయిందని ఆందోళన చెందుతుంటారు. అసలు సమస్య చెల్లింపుల్లో మాత్రమే లేదు.. మనకు తెలియకుండా చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లలో దాగి ఉంది. మీ క్రెడిట్ స్కోర్‌ను దెబ్బతీసే ఆ 5 ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.గడువు దాటాక కడుతున్నారా?: ఒక రోజు ఆలస్యమైతే ఏమవుతుందిలే అనుకోవడం పెద్ద పొరపాటు. మీరు డ్యూ డేట్ దాటిన తర్వాత కట్టే ప్రతి రూపాయి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో ఆలస్య చెల్లింపుగా నమోదవుతుంది. ఇది మీ స్కోర్‌పై శాశ్వత ముద్ర వేస్తుంది. దీనికి పరిష్కారం ఆటో-డెబిట్ ఆప్షన్ పెట్టుకోవడం.గడువు దాటాక కడుతున్నారా?: ఒక రోజు ఆలస్యమైతే ఏమవుతుందిలే అనుకోవడం పెద్ద పొరపాటు. మీరు డ్యూ డేట్ దాటిన తర్వాత కట్టే ప్రతి రూపాయి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో ఆలస్య చెల్లింపుగా నమోదవుతుంది. ఇది మీ స్కోర్‌పై శాశ్వత ముద్ర వేస్తుంది. దీనికి పరిష్కారం ఆటో-డెబిట్ ఆప్షన్ పెట్టుకోవడం.క్రెడిట్ కార్డు ఫుల్: మీ కార్డు లిమిట్ లక్ష రూపాయలు ఉంటే.. మీరు అందులో రూ.70,000 - రూ.80,000 ఖర్చు చేస్తున్నారా? మీరు మొత్తం బిల్లు కడుతున్నప్పటికీ లిమిట్‌లో 30శాతం కంటే ఎక్కువ వాడితే బ్యాంకులు మిమ్మల్ని ఆర్థిక ఒత్తిడిలో ఉన్న కస్టమర్‌గా పరిగణిస్తాయి. మీ వినియోగాన్ని 30 శాతం లోపే ఉంచుకుంటే స్కోరు వేగంగా పెరుగుతుంది.క్రెడిట్ కార్డు ఫుల్: మీ కార్డు లిమిట్ లక్ష రూపాయలు ఉంటే.. మీరు అందులో రూ.70,000 - రూ.80,000 ఖర్చు చేస్తున్నారా? మీరు మొత్తం బిల్లు కడుతున్నప్పటికీ లిమిట్‌లో 30శాతం కంటే ఎక్కువ వాడితే బ్యాంకులు మిమ్మల్ని ఆర్థిక ఒత్తిడిలో ఉన్న కస్టమర్‌గా పరిగణిస్తాయి. మీ వినియోగాన్ని 30 శాతం లోపే ఉంచుకుంటే స్కోరు వేగంగా పెరుగుతుంది.సెటిల్‌మెంట్ ట్యాగ్: గతంలో ఏదైనా లోన్ కట్టలేక బ్యాంకుతో సెటిల్‌మెంట్ చేసుకున్నారా..? సెటిల్‌మెంట్ అంటే బ్యాంకు తన బాకీలో కొంత వదులుకుందని అర్థం. ఇది మీ రిపోర్ట్‌లో %బావ్శ్రీవ‌ుస% అని కనిపిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో కొత్త లోన్లు రావడం కష్టమవుతుంది. పాత బకాయిలను పూర్తిగా క్లియర్ చేసి ఐబవం తీసుకోవడం ఉత్తమం.సెటిల్‌మెంట్ ట్యాగ్: గతంలో ఏదైనా లోన్ కట్టలేక బ్యాంకుతో సెటిల్‌మెంట్ చేసుకున్నారా..? సెటిల్‌మెంట్ అంటే బ్యాంకు తన బాకీలో కొంత వదులుకుందని అర్థం. ఇది మీ రిపోర్ట్‌లో అని కనిపిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో కొత్త లోన్లు రావడం కష్టమవుతుంది. పాత బకాయిలను పూర్తిగా క్లియర్ చేసి తీసుకోవడం ఉత్తమం.పదే పదే అప్లై: మీరు లోన్ లేదా కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారీ బ్యాంక్ మీ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తుంది. దీన్ని హార్డ్ ఎంక్వైరీ అంటారు. తక్కువ కాలంలో ఎక్కువ బ్యాంకుల చుట్టూ తిరిగితే, మీకు డబ్బు అత్యవసరంగా అవసరమని భావించి బ్యాంకులు మీ అప్లికేషన్‌ను రిజెక్ట్ చేస్తాయి. ఇది మీ స్కోర్‌ను మరింత తగ్గిస్తుంది.పదే పదే అప్లై: మీరు లోన్ లేదా కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారీ బ్యాంక్ మీ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తుంది. దీన్ని హార్డ్ ఎంక్వైరీ అంటారు. తక్కువ కాలంలో ఎక్కువ బ్యాంకుల చుట్టూ తిరిగితే, మీకు డబ్బు అత్యవసరంగా అవసరమని భావించి బ్యాంకులు మీ అప్లికేషన్‌ను రిజెక్ట్ చేస్తాయి. ఇది మీ స్కోర్‌ను మరింత తగ్గిస్తుంది.క్రెడిట్ మిక్స్: కేవలం పర్సనల్ లోన్లు మాత్రమే ఉండటం కంటే.. సెక్యూర్డ్, అన్‌సెక్యూర్డ్ లోన్ల మిశ్రమం ఉంటే మీ ప్రొఫైల్ బలంగా ఉంటుంది. అసలు లోన్లే లేకపోయినా క్రెడిట్ హిస్టరీ లేక స్కోరు పెరగదు.క్రెడిట్ మిక్స్: కేవలం పర్సనల్ లోన్లు మాత్రమే ఉండటం కంటే.. సెక్యూర్డ్, అన్‌సెక్యూర్డ్ లోన్ల మిశ్రమం ఉంటే మీ ప్రొఫైల్ బలంగా ఉంటుంది. అసలు లోన్లే లేకపోయినా క్రెడిట్ హిస్టరీ లేక స్కోరు పెరగదు

# మీ సొంతింటి కలను నిజం చేసే బ్యాంకులు ఇవే..! అది కూడా అతి తక్కువ వడ్డీకి




సొంత ఇల్లు కలను నెరవేర్చుకోవడానికి తక్కువ వడ్డీతో గృహ రుణాలు ఇచ్చే బ్యాంకుల వివరాలు ఇక్కడ ఉన్నాయి. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటివి తక్కువ వడ్డీ రేట్లతో అందిస్తున్నాయి. సొంత ఇల్లు కలిగి ఉండటం ప్రతి ఒక్కరి కల. అద్దె ఇళ్లలో నివసించే వారికి సొంత ఇల్లు ఉండాలనే కోరిక ఉంటుంది. అయితే చాలా మంది నిల్లు నిర్మించుకోవడానికి, లేదా కొనుగోలు చేయడానికి బ్యాంకుల లోను తీసుకుంటూ ఉంటారు. అలా లోన్ తీసుకొని ఇల్లు కొనాలి, కట్టుకొవాలి అని ఆలోచిస్తున్న వారికి ఓ గుడ్‌న్యూస్. అతి తక్కువ వడ్డీకే హెూమ్ లోన్ ఇస్తున్న బ్యాంకులు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం.సొంత ఇల్లు కలిగి ఉండటం ప్రతి ఒక్కరి కల. అద్దె ఇళ్లలో నివసించే వారికి సొంత ఇల్లు ఉండాలనే కోరిక ఉంటుంది. అయితే చాలా మంది నిల్లు నిర్మించు కోవడానికి, లేదా కొనుగోలు చేయడానికి బ్యాంకుల లోను తీసుకుంటూ ఉంటారు. అలా లోన్ తీసుకొని ఇల్లు కొనాలి, కట్టుకొవాలి అని ఆలో చిస్తున్న వారికి ఓ గుడ్‌న్యూస్. అతి తక్కువ వడ్డీకే హెూమ్ లోన్ ఇస్తున్న బ్యాంకులు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం..సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా.. మీరు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి దాదాపు 30 సంవ్సరాల టైమ్ పిరియడ్‌తో హెూమ్ లోన్ తీసుకోవచ్చు. దీని ప్రాసెసింగ్ ఫీజు రూ.20,000 కంటే తక్కువ. దీనిలో బ్యాంకు ఉద్యోగస్తులకు ఇంటి విలువలో 90 శాతం వరకు రుణాలు అందించగలదు. వ్యాపారం చేసే వ్యక్తులకు ఇంటి విలువలో 80 శాతం వరకు రుణాలు ఇస్తారు. ఇక్కడ గృహ రుణాలు సంవత్సరానికి 7.35 శాతం వడ్డీ రేటుతో అందుబాటులో ఉన్నాయి.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. మీరు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి దాదాపు 30 సంవత్సరాల టైమ్ పిరియడ్‌తో హెూమ్ లోన్ తీసుకోవచ్చు. దీని ప్రాసెసింగ్ ఫీజు రూ.20,000 కంటే తక్కువ. దీనిలో బ్యాంకు ఉద్యోగస్తులకు ఇంటి విలువలో 90 శాతం వరకు రుణాలు అందించగలదు. వ్యాపారం చేసే వ్యక్తులకు ఇంటి విలువలో 80 శాతం వరకు రుణాలు ఇస్తారు. ఇక్కడ గృహ రుణాలు సంవత్సరానికి 7.35 శాతం వడ్డీ రేటుతో అందుబాటులో ఉన్నాయి.బ్యాంక్ ఆఫ్ ఇండియా.. మీరు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి గృహ రుణం తీసుకుంటుంటే, మీకు 30 సంవత్సరాల కాలానికి రుణం లభిస్తుంది. మీరు రూ.5 కోట్ల వరకు రుణం తీసుకోవచ్చు. ఈ బ్యాంక్ మీ ఆస్తి విలువలో 90 శాతం వరకు రుణం ఇస్తుంది. వడ్డీ రేటు సంవత్సరానికి 7.35 శాతం వరకు ఉంటుంది.బ్యాంక్ ఆఫ్ ఇండియా.. మీరు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి గృహ రుణం తీసుకుంటుంటే, మీకు 30 సంవత్సరాల కాలానికి రుణం లభిస్తుంది. మీరు రూ.5 కోట్ల వరకు రుణం తీసుకోవచ్చు. ఈ బ్యాంక్ మీ ఆస్తి విలువలో 90 శాతం వరకు రుణం ఇస్తుంది. వడ్డీ రేటు సంవత్సరానికి 7.35 శాతం వరకు ఉంటుంది.బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర గృహ రుణ కాలపరిమితి 30 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ బ్యాంక్ గృహ రుణాలపై వడ్డీ రేటు సంవత్సరానికి 7.10 శాతం నుండి ప్రారంభమవుతుంది. ఇది మంచి స్కోరు ఉన్న కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. చాలా సందర్భాలలో, ఈ బ్యాంక్ ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేయదు. మహిళా కస్టమర్లు, రక్షణ సిబ్బంది కూడా వడ్డీ రేటుపై అదనంగా 0.05 శాతం తగ్గింపు పొందవచ్చు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర గృహ రుణ కాలపరిమితి 30 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ బ్యాంక్ గృహ రుణాలపై వడ్డీ రేటు సంవత్సరానికి 7.10 శాతం నుండి ప్రారంభమవుతుంది. ఇది మంచి %జ×దీ×మా% స్కోరు ఉన్న కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. చాలా సందర్భాలలో, ఈ బ్యాంక్ ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేయదు. మహిళా కస్టమర్లు, రక్షణ సిబ్బంది కూడా వడ్డీ రేటుపై అదనంగా 0.05 శాతం తగ్గింపు పొందవచ్చు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణం 7.35 శాతం వార్షిక వడ్డీ రేటుకు లభిస్తుంది. దీనిని 30 సంవత్సరాల కాలానికి తీసుకోవచ్చు. ఈ రుణాన్ని ఇంటి కొనుగోలు, ఇంటి పునరుద్ధరణ లేదా మరమ్మత్తు కోసం ఉపయోగించవచ్చు. బ్యాంకు ఇంటి ధరలో 90 శాతం వరకు రుణాలను అందిస్తుంది. ఇది ప్రధానమంత్రి గృహనిర్మాణ పథకానికి కూడా మద్దతు ఇస్తుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణం 7.35 శాతం వార్షిక వడ్డీ రేటుకు లభిస్తుంది. దీనిని 30 సంవత్సరాల కాలానికి తీసుకోవచ్చు. ఈ రుణాన్ని ఇంటి కొనుగోలు, ఇంటి పునరుద్ధరణ లేదా మరమ్మత్తు కోసం ఉపయోగించవచ్చు. బ్యాంకు ఇంటి ధరలో 90 శాతం వరకు రుణాలను అందిస్తుంది. పథకానికి కూడా మద్దతు ఇస్తుంది.

# ఆర్‌బీఐ మరో బిగ్ డెసిషన్ ఈఎంఐలు, లోన్లు, క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్




క్రెడిట్ స్కోర్ ఆర్థికపరంగా ఎంత ముఖ్యమనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మీరు ఫైనాన్షియల్‌గా ఎలా ఉన్నారనేది మీ క్రెడిట్ రిపోర్టును చూస్తే తెలిపిపోతుంది. మీ ఆర్థిక పరిస్థితిని క్రెడిట్ రిపోర్టుతో ఎవరైనా అంచనా వేయవచ్చు. లోన్లు, క్రెడిట్ కార్డు పొందాలనుకునేవారికి సిబిల్ స్కోర్ అనేది అత్యంత ముఖ్యం. ఇప్పుడు క్రెడిట్ రిపోర్ట్‌కు సంబంధించి ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి వారానికి ఒకసారి బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు క్రెడిట్ రిపోర్ట్ డేటాను సిబిల్ బ్యూర్‌కు అందించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న నిబంధనల్లో ఇప్పుడు మార్పులు చేసింది. కొత్త నిబంధనలు వచ్చే ఏడాది జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి.ఒక నెల నుంచి వారం వరకు..గతంలో నెలకు ఒకసారి బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు నెలకు ఒకసారి మాత్రమే కస్టమర్ల క్రెడిట్ రిపోర్టును అప్డేడ్ చేసి బ్యూరోకు పంపించాల్సి ఉండేది. కానీ ఈ ఏడాది జనవరి 1 నుంచి దానిని 15 రోజులకు మార్చారు. 15 రోజులకు ఒకసారి క్రెడిట్ రిపోర్ట్ అప్డేట్ చేసేలా ఆర్బీఐ ఆదేశాలిచ్చింది. ఇక వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి వారానికి ఒకసారి డేటాను ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల మోసాల గుర్తింపును మెరుగుపర్చడం, వినియోగదారులకు ఖచ్చితమైన సమాచారం అందుతుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. తాజాగా విడుదల చేసిన క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టింగ్ డైరెక్షన్స్,2025 ముసాయిదా సవరణలో ఈ మార్పులను ఆర్బీఐ విడుదల చేసింది.

# నేను 21 ఏళ్లకే వచ్చేసాను కానీ కరెక్ట్ ఏజ్ ఇదే



స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రోషన్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో రామ్ చరణ్ గారు మిమ్మల్ని చాలా ప్రశంసించారు కదా.. ఎలా అనిపించింది.? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. చాలా ఆనందంగా ఉంది. చరణ్ అన్న నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. నా గురించి మా సినిమా గురించి టీం గురించి ఆయన చాలా బాగా మాట్లాడారు. నిజంగా చాలా సంతోషంగా ఉంది. 1948లో జరిగే కథ ఇది.. యాక్షన్ డ్రామా వార్ అన్ని చాలా గ్రాండ్ గా ఉంటాయి. చరిత్రలో బైరాన్ పల్లి గురించి చాలామందికి తెలుసు. అందులో మైఖేల్ అనే ఒక ఫిక్షనల్ క్యారెక్టర్ ని క్రియేట్ చేసి ఈ కథని ప్రజెంట్ చేయడం జరిగింది. నేను మామూలుగా తెలుగు మాట్లాడతాను. అయితే ఈ క్యారెక్టర్ ప్రాపర్ హైదరాబాది. ఆ యాస స్పష్టంగా నేర్చుకోవడం జరిగింది. మా డైరెక్టర్ హెల్ప్ తో పాటు వర్క్ షాప్స్ కూడా చేశాం అన్నారు రోషన్.నిజానికి హీరోలందరూ 25 ఏళ్ల ఏజ్ లోనే వస్తారు. నేను 21 ఏళ్లకే వచ్చేసాను. బ్రేక్ లాగా అనిపిస్తుంది కానీ కరెక్ట్ ఏజ్ ఇదే. కం బ్యాక్ ఇవ్వడానికి ఇదే కరెక్ట్ ఏజ్. ఈ గ్యాప్ తీసుకోవడం కూడా కంప్లీట్ గా నా నిర?యమే. యాక్టింగ్ అంటే చాలా హ్యూమన్ ఎమోషన్స్ తెలియాలి. దానికి ఒక మెచ్యూరిటీ కావాలి. ఈ మూడేళ్లలో చాలా ట్రావెల్ చేశాను. చాలా నేర్చుకున్నాను. ఈ మూడేళ్లు చాలా హ్యాపీగా జరిగింది. ఇండియాకి స్వతంత్రం వచ్చిన తర్వాత ఇంకా హైదరాబాద్ కి స్వతంత్రం రాని రోజుల్లో జరిగిన కథ ఇది. మా డైరెక్టర్ గారు అన్ని రిఫరెన్సులు ఇచ్చారు. స్వప్న గారు చాలా పర్టికులర్ గా ఉంటారు. డైరెక్టర్ గారు, స్వప్న గారు, ఆర్ డైరెక్టర్ తోట గారు ప్రతిదీ రీసెర్చ్ చేశారు. ఆ కాలంలో ఎలా ఉండేవారు డైరెక్టర్ గారు ప్రతీది కేర్ తీసుకుని చేశారు. ఈ సినిమా కోసం చాలా వర్క్ షాపులు కూడా చేశాము. ఇందులో అదుతేమైన డ్రామా ఉంది. ప్రతి దానికి ఒక కనెక్షన్ ఉంటుంది. హాలీవుడ్ లో స్పైడర్ మాన్ లాంటి సినిమాలు దాదాపు 3000 కోట్లు పెట్టి తీస్తారు కానీ అందులో ఒక కొత్త నటుడు ఉంటాడు. ఖర్చు పెట్టేది సినిమా మీద. ఉంది కాబట్టే అంత పెట్టారు. ఒత్తిడి ఉంటుంది. అయితే నేను ద ృష్టి పెట్టాల్సింది యాక్టింగ్ పైనే. నేనొక్కడినే కాదు బైరాన్ పల్లి గ్రామంలో ప్రతి క్యారెక్టర్ కి ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ కి ఒక ప్రారంభం ముగింపు ఉంటుంది. ఇక తర్వాత సినిమాల గురించి మాట్లాడుతూ.. ఈసారి ఎక్కువ గ్యాప్ లేకుండా కనీసం రెండు సంవత్సరాలకి మూడు సినిమాలు చేయాలని అనుకుంటున్నాను అని చెప్పుకొచ్చారు రోషన్.

# రవితేజ నా భర్త ఫ్యాన్స్‌కు షాక్ ఇచ్చిన హీరోయిన్!

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన స్క్రీన్ మీద కనిపిస్తే పూనకాలు వచ్చే ఫ్యాన్స్ కోట్లాది మంది




ఉన్నారు. అయితే, తాజాగా ఒక స్టార్ హీరోయిన్ అందరి ముందూ స్టేజ్ మీద నిలబడి.. "రవితేజ నా భర్త" అంటూ బాంబు పేల్చింది. ఈ మాట వినగానే అక్కడ ఉన్న వారందరితో పాటు సోషల్ మీడియాలో నెటిజన్లు కూడా ఒక్కసారిగా అవాక్కయ్యారు. అసలు రవితేజకు ఆ హీరోయిన్ భార్య కావడం ఏంటి? వీరిద్దరి మధ్య అసలేం జరుగుతోంది? అని అంతా ఆరా తీయడం మొదలుపెట్టారు.అయితే, ఇక్కడ ఒక చిన్న ట్విస్ట్ ఉంది. రవితేజను నా భర్త అని సంబోధించింది మరెవరో కాదు.. 'ఖిలాడి' బ్యూటీ డింపుల్ హయాతి! రవితేజ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఈ సినిమాకు సంబంధించిన ప్రెస్ మీట్ ఇటీవల ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డింపుల్ మాట్లాడుతూ.. తన పాత్ర గురించి వివరిస్తూ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ సినిమాలో ఆమె రవితేజకు భార్యగా నటిస్తోంది. "సినిమాలో ఆయన నా భర్త.. ఆ పాత్ర పరంగానే నేను అలా అన్నాను" అని క్లారిటీ ఇవ్వడంతో అంతా నవ్వుకున్నారు.ఈ సందర్భంగా డింపుల్ హయాతి రవితేజపై ప్రశంసల జల్లు కురిపించింది. గతంలో ఆయనతో కలిసి 'ఖిలాడి' సినిమాలో నటించిన డింపుల్, మళ్ళీ ఈ సినిమాలో జోడీ కట్టడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. రవితేజ గారితో పని చేయడం అంటే సెట్‌లో ఎనర్జీ లెవల్స్ ఎప్పుడూ పీక్స్‌లో ఉంటాయని, ఆయన టైమింగ్ మరియు డెడికేషన్ తనను ఎంతో ఇన్‌స్పైర్ చేస్తాయని ఆమె చెప్పుకొచ్చింది.'భర్త మహాశయులకు విన్నప్తి' సినిమా ఒక అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోంది. భార్యాభర్తల మధ్య ఉండే చిన్న చిన్న గొడవలు, సరదాలు మరియు భావోద్వేగాలను ఈ సినిమాలో దర్శకుడు ఎంతో హ ృద్యంగా చూపించబోతున్నారట. రవితేజ మార్క్ కామెడీ మరియు డింపుల్ గ్లామర్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.మొత్తానికి "రవితేజ నా భర్త" అంటూ డింపుల్ చేసిన కామెంట్స్ కేవలం సినిమా ప్రమోషన్లలో భాగంగా మరియు తన పాత్ర ప్రాముఖ్యతను చెప్పడానికి చేసినవే అని స్పష్టమైంది. రవితేజ గ్లామర్, డింపుల్ అందం.. వీరిద్దరి మధ్య సాగే ఈ ఫ్యామిలీ డ్రామా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి!

# 15 ఏళ్లకే హీరోయిన్‌గా ఎంట్రీ




గ్లామర్ ప్రపంచంలో దశాబ్ద కాలం పాటు హీరోయిన్‌గా నిలదొక్కుకోవడం అంటే సామాన్యమైన విషయం కాదు. ఏటా వందల మంది కొత్త భామలు వస్తున్నా, తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటి తమన్నా భాటియా. నేడు(డిసెంబర్? 21) ఆమె పుట్టినరోజు సందర్భంగా, ఒక సాధారణ ముంబై అమ్మాయి దక్షిణాది సినీపరిశ్రమలో స్టార్? హీరోయిన్?గా ఎలా ఎదిగిందో తెలుసుకుందాం.ముంబై టు హైదరాబాద్.తమన్నా 1989, డిసెంబర్ 21న ముంబైలో ఒక సింధీ కుటుంబంలో జన్మించింది. ఆమె తండ్రి సంతోష్ భాటియా డైమండ్ మర్చంట్. అయితే తమన్నాకు చిన్నప్పటి నుంచే కళల పట్ల ఆసక్తి ఉండేది. కేవలం 13 ఏళ్ల వయసులోనే ప ృథ్వీ థియేటర్‌లో నటనలో శిక్షణ పొందింది. ఆ పట్టుదలే ఆమెను 15 ఏళ్లకే 'చాంద్ సా రోషన్ చెహ్రా' సినిమాతో హీరోయిన్‌గా మార్చింది. ఆ తర్వాత 'శ్రీ' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైనా, మొదట్లో ఆమెకు అంతగా గుర్తింపు రాలేదు. కానీ ఓటమిని అంగీకరించని నైజం ఆమెను 'మిల్కీ బ్యూటీ'గా మార్చింది.సంఖ్యాశాస్త్రంపై నమ్మకంతో పేరు మార్పు.చాలా మందికి తెలియని విషయం ఏంటంటే, తమన్నా తన కెరీర్ ఆరంభంలో వరుస పరాజయాలను ఎదుర్కొంది. ఆ సమయంలోనే న్యూమరాలజీని నమ్మి తన పేరులోని అక్షరాలను మార్చుకుంది. గా మారింది. ఆశ్చర్యకరంగా ఆ తర్వాతే ఆమెకు 'హ్యాపీ డేస్' వంటి భారీ హిట్ లభించింది. అప్పటి నుండి ఆమె వెనుదిరిగి చూసుకోలేదు.తమన్నా తన వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచేది. కానీ గత ఏడాదిగా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ఆమె సీరియస్ రిలేషన్‌లో ఉన్నట్లు స్వయంగా ప్రకటించింది. "విజయ్ నా హ్యాపీ ప్లేస్" అని ఆమె చెప్పిన మాటలు నెట్టింట వైరల్ అయ్యాయి. కానీ ప్రస్తుతం వాళ్లిద్దరూ బ్రేకప్? చేసుకున్నట్లు టాక్?. గతంలో ఒక క్రికెటర్‌తో లేదా బిజినెస్‌మెన్‌తో పెళ్లి అంటూ వచ్చిన రూమర్లన్నింటికీ ఆమె తన పనితోనే సమాధానం చెప్పింది. ఆమెకు వంట చేయడం కంటే తినడం ఇష్టమని, ముఖ్యంగా చాక్లెట్లు అంటే ప్రాణమని చెబుతుంటుంది.కేవలం సినిమాలే కాదు, తమన్నా ఒక సక్సెస్‌ఫుల్ బిజినెస్ ఉమెన్ కూడా. ఆమెకు 'వైట్ అండ్ గోల్డ్' అనే జ్యువెలరీ బ్రాండ్ ఉంది. తన తండ్రి డైమండ్ బిజినెస్‌లో ఉన్న అనుభవంతో ఆమె ఈ వ్యాపారాన్ని కూడా విజయవంతంగా నడిపిస్తోంది. వెండితెరపైనే కాదు, రియల్ లైఫ్ లోనూ ఆమె ఒక 'బాస్ లేడీ' అని నిరూపించుకుంది. అబ్బాయిల కలల రాకుమారిగా తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న తమన్నా భాటియా.. భవిష్యత్తులో మరిన్ని విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించాలని కోరుకుంటూ.. హ్యాపీ బర్త్ డే మిల్కీ బ్యూటీ!

# అప్పుడు తినడానికి తిండి లేక అలమటించింది ఇప్పుడు కోట్లల్లో రెమ్యునరేషన్



సినిమా ఇండస్ట్రీలో ముద్దుగుమ్మల డిమాండ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. సీనియర్ హీరోయిన్స్ తో పాటు యంగ్ హీరోయిన్స్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఇప్పుడు ఒకొక్కరు కోట్ల రూపాయిలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. హీరోయిన్స్‌గానే కాదు స్పెషల్ సాంగ్స్‌లోనూ నటిస్తూ కోట్లు డిమాండ్ చేస్తున్నారు. స్టార్ డమ్‌ను బట్టి రెమ్యునరేషన్ అందుకుంటున్నారు అందాల భామలు.అలాగే పై ఫొటోలో కనిపిస్తున్న ముద్దుగుమ్మ కూడా.. చాలా మందిలానే ఈ చిన్నది కూడా ఇండస్ట్రీకి రాక ముందు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. పడరాని పాట్లు పడింది. మొత్తానికి సక్సెస్ అయ్యింది. ఇప్పుడు కోట్లల్లో రెమ్యునరేషన్ అందుకుంటుంది. ఇంతకూ ఈ బ్యూటీ ఎవరో తెలుసా.? తన అందంతో దేశాన్నే ఊపేసింది ఆమె.అలాగే పై ఫొటోలో కనిపిస్తున్న ముద్దుగుమ్మ కూడా.. చాలా మందిలానే ఈ చిన్నది కూడా ఇండస్ట్రీకి రాక ముందు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. పడరాని పాట్లు పడింది. మొత్తానికి సక్సెస్ అయ్యింది. ఇప్పుడు కోట్లల్లో రెమ్యునరేషన్ అందుకుంటుంది. ఇంతకూ ఈ బ్యూటీ ఎవరో తెలుసా.? తన అందంతో దేశాన్నే ఊపేసింది ఆమె.చూడచక్కని రూపంతో ఆకట్టుకునే ఆ భామ డాన్స్‌ల్లో తోపు.. అందంలో అప్సరస.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.? స్టేజ్‌పై ఆమె డాన్స్ చేస్తే అలా చూస్తూ ఉండిపోవాల్సిందే. ఆ బ్యూటీ మన రెబల్ స్టార్ ప్రభాస్‌తో ఆడిపాడింది. ఇంతకూ ఆమె మరెవరో కాదు బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. అందాల భామ నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు.చూడచక్కని రూపంతో ఆకట్టుకునే ఆ భామ డాన్స్‌ల్లో తోపు.. అందంలో అప్సరస.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.? స్టేజ్‌పై ఆమె డాన్స్ చేస్తే అలా చూస్తూ ఉండిపోవాల్సిందే. ఆ బ్యూటీ మన రెబల్ స్టార్ ప్రభాస్‌తో ఆడిపాడింది. ఇంతకూ ఆమె మరెవరో కాదు బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. అందాల భామ నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు.నోరా ఫతేహి ఎక్కడ ఉన్నా ఆ వైబ్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. నోరా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా సవాళ్ళను ఎదుర్కొంది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని చాలా ప్రయత్నాలు చేసింది ఈ బ్యూటీ. అలాగే సినీ స్టూడియోల చుట్టూ తిరిగింది. ఎన్నో ఆడిషన్స్ ఇచ్చింది. కెనడా నుంచి చేతిలో రూ. 5వేలతో ఇండియాలో అడుగుపెట్టిందట నోరా.నోరా ఫతేహి ఎక్కడ ఉన్నా ఆ వైబ్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. నోరా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా సవాళ్ళను ఎదుర్కొంది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని చాలా ప్రయత్నాలు చేసింది ఈ బ్యూటీ. అలాగే సినీ స్టూడియోల చుట్టూ తిరిగింది. ఎన్నో ఆడిషన్స్ ఇచ్చింది. కెనడా నుంచి చేతిలో రూ. 5వేలతో ఇండియాలో అడుగుపెట్టిందట నోరా.అవకాశాల కోసం చెప్పులు అరిగేలా తిరిగిందట. కడుపు నింపుకోవడానికి ఒక్క గుడ్డు, ఒక్క బ్రేడ్ మాత్రమే తినేదట అప్పట్లో.. ఇప్పుడు ఆమె ఓ స్టార్.. స్పెషల్ సాంగ్స్ కు కేరాఫ్ అడ్రస్. 5 నిమిషాల సాంగ్ కోసం రూ. రెండు కోట్లకు పైగా వసూల్ చేస్తుంది. అలాగే ఈ చిన్నదాని ఆస్తిపాస్తులు రూ. 50కోట్లకు పైనే ఉన్నాయట. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తెగ సందడి చేస్తుంది.అవకాశాల కోసం చెప్పులు అరిగేలా తిరిగిందట. కడుపు నింపుకోవడానికి ఒక్క గుడ్డు, ఒక్క బ్రేడ్ మాత్రమే తినేదట అప్పట్లో.. ఇప్పుడు ఆమె ఓ స్టార్.. స్పెషల్ సాంగ్స్ కు కేరాఫ్ అడ్రస్. 5 నిమిషాల సాంగ్ కోసం రూ. రెండు కోట్లకు పైగా వసూల్ చేస్తుంది. అలాగే ఈ చిన్నదాని ఆస్తిపాస్తులు రూ. 50కోట్లకు పైనే ఉన్నాయట. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తెగ సందడి చేస్తుంది.

# యంగ్ బ్యూటీ పేరు అడిగితే తడబడిన రామ్ చరణ్! ఎవరా బ్యూటీ



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటనలో ఎంత పవర్‌ఫుల్ అనిపిస్తారో, బయట అంత సైలెంట్‌గా, అమాయకంగా కనిపిస్తుంటారు. అయితే ఆయనకున్న ఒకే ఒక్క అలవాటు.. మనుషుల పేర్లు మర్చిపోవడం! అప్పుడెప్పుడో ప్రమోషన్స్ సమయంలో ఎన్టీఆర్ ఈ విషయాన్ని బయట పెట్టి చరణ్‌ను ఆటాడుకున్నారు. తాజాగా మరోసారి చరణ్ తన మార్క్ మతిమరుపును ప్రదర్శించి మరోసారి అందరినీ నవ్వించారు. హీరో శ్రీకాంత్ కొడుకు రోషన్ మేక నటించిన 'ఛాంపియన్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఈ సరదా సన్నివేశం చోటుచేసుకుంది.అసలేం జరిగింది?ఈ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామ్ చరణ్, సినిమా యూనిట్‌ను విష్ చేస్తూ స్పీచ్ ఇచ్చారు. ఈ క్రమంలో హీరోయిన్ గురించి ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు చరణ్ ఒక్కసారిగా ఆగిపోయారు. ఆమె పేరు అనస్వర రాజన్ అని గుర్తుకు రాక పక్కన ఉన్నవారిని అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో ఆయన మొహంలో కనిపించిన 'అయ్యో మర్చిపోయానే' అనే ఎక్స్‌ప్రెషన్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. సాధారణంగానే చరణ్ ఇలా పేర్లు మర్చిపోతుంటారని తెలిసిన మీమర్స్, దీనిపై రకరకాల మీమ్స్ వేస్తున్నారు."చరణ్ అన్నకు తన సినిమాల పేర్లు గుర్తున్నాయేమో గానీ, పక్కన ఉన్న హీరోయిన్ పేర్లు మాత్రం ఎప్పటికీ గుర్తుండవు!" అని ఒకరంటే, "ఎన్టీఆర్ ఎప్పుడో చెప్పారు.. చరణ్ తన పేరు కూడా మర్చిపోయి ఇంటర్వ్యూలో కూర్చుంటాడని.. ఇప్పుడు అది నిజమైంది!" అంటూ మరొకరు, "హీరోయిన్ అనస్వర అయితే.. చరణ్ మాత్రం 'నిశ్శబ్దం' అయిపోయారు! అంటూ ఇంకొకరు.. ఇలా సరదా మీమ్స్? నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.వాస్తవానికి చరణ్ ఎప్పుడూ ఏదో ఒక ఆలోచనలో ఉంటారని, అందుకే ఇలా పేర్లు గుర్తుకు రావని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. అయినా కూడా ఆ తడబాటును ఆయన కవర్ చేసే విధానం కూడా చాలా క్యూట్‌గా ఉంటుందని ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. "పేరు ఏదైతే ఏముంది అన్న.. నీ నవ్వు చాలు!" అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.ఏది ఏమైనా 'ఛాంపియన్' ఈవెంట్‌లో చరణ్ చేసిన ఈ సరదా పని సినిమాకు మంచి పబ్లిసిటీని తెచ్చిపెట్టింది. రోషన్ మేక హీరోగా, అనస్వర రాజన్ హీరోయిన్‌గా తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కాబోతోంది. మరి ఈ 'ఛాంపియన్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తాడో చూడాలి. రామ్?చరణ్?, జాన్వీకపూర్? జంటగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో భారీ అంచనాల నడుమ 'పెద్ది' సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే!

# హీరో శివ కార్తికేయన్ కారు ప్రమాదం



తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటన చెన్నై నగరంలోని మధ్య కైలాశ్ ప్రాంతంలో చోటుచేసుకుంది. భారీ ట్రాఫిక్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఒక్కసారిగా జరిగిన ఈ యాక్సిడెంట్‌తో అక్కడ కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కొద్దిసేపట్లోనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసి రాకపోకలను సజావుగా కొనసాగించారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే శివ కార్తికేయన్ కారు స్వల్పంగా దెబ్బతిన్నట్లు సమాచారంప్రమాదం జరిగిన అనంతరం రెండు కార్ల డ్రైవర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో శివ కార్తికేయన్ కూడా అక్కడే ఉండి పరిస్థితిని గమనించారు. ఈ ఘటనను అక్కడే ఉన్న కొంతమంది వాహనదారులు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేయగా, ఆ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇదిలా ఉండగా, 'రెమో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన శివ కార్తికేయన్ ప్రస్తుతం కీలక సినిమాలతో బిజీగా ఉన్నారు. సుధా కొంగర దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పరాశక్తి' సినిమాతో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీల నటిస్తోంది. తాజాగా ఈ ప్రమాద వార్త బయటకు రావడంతో అభిమానులు ఆందోళన చెందినా, ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊరట చెందుతున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com